RNI.No.TELTEL/2013/52694 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 278 | ఆదిలాబాద్ | శుక్రవారం, మార్చి 28, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12






## ఏప్రిల్ 6న పంబన్ కొత్త రైల్వే వంతెనను ప్రారంబించనున్న ప్రధాని మోదీ

- భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీప్వాన్ని కలుపనున్న వంతెన
- ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్టను వంతెనను నిర్మించిన రైల్వేశాఖ



**న్యూ డిల్లీ :**
పంబన్ కొత్త రైల్వే వంతెన త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఏప్రిల్ 6న రామనవమి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులో పర్యటించనున్నదారు. ఈ సందర్భంగా వంతెనను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే వంతెనను ప్రారంభించి రామేశ్వరం రామనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. 2.5 కిలోమీటర్ల పొడవైన ఈ పంబన్ వంతెన.. భారత ప్రధాన భూభాగంతో రామేశ్వరం దీప్వాన్ని కలుపుతుంది. బ్రిటీష్ కాలంలో నిర్మించిన వంతెనపై రైలు ప్రయాణించేందుకు 25 నుంచి 30 నిమిషాల సమయం పట్టగా.. సరికొత్తగా నిర్మించిన వంతెనపై కేవలం ఐదు నిమిషాల్లోనే దూసుకెళ్లనున్నది. ఆసియాలోనే తొలిసారిగా వర్టికల్ లిఫ్టను వంతెనను రైల్వేశాఖ నిర్మించింది. పాత పంబన్ బ్రిడ్జి స్థానంలో అందుబాటులోకి రానున్నది. పాత వంతెన 1914లో నిర్మించారు. ఈ వంతెన తప్పుపట్టి శిథిలావస్థకు చేరడంతో 2022లో మూసివేశారు. రైలు వికాస్ నిగమ్ లిమిటెడ్ (%=ఎచీూ%) రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించింది. గతేడాది నవంబర్‌లో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే వంతెన పూర్తయ్యిందని.. త్వరలోనే అందుబాటులోకి రానుందంటూ సమాచారం అందించారు. 1914లో నిర్మించిన పంబన్ వంతెన 104 సంవత్సరాలు రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించిందని.. తుప్పుపట్టడం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయన్నారు. దాని సమీపంలోనే కొత్త పంబన్ వంతెనను నిర్మించామన్నారు. వేగంతో పాటు సరికొత్త టెక్నాలజీని వినియోగించి వంతెనను నిర్మించామన్నారు.కొత్తగా నిర్మించిన వంతెనపై ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. రైల్వే సేఫ్టీ కమిషనర్ వంతెనపై 75 కిలోమీటర్ల వేగంతో రైలు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని ఆర్‌వీఎన్ఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. కొత్త వంతెనకు తుప్పు సమస్య రాకుండా మూడు పొరల పాలీసిలోక్సేన్ పెయింట్ వేశారు. దాంతో దాదాపు 58 సంవత్సరాల వరకు తుప్పు ముప్పు ఉండదు. చిన్న చిన్న మరమ్మతులు చేస్తే వందేళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సముద్రంలో వేసిన దిమ్మెలకు ఇబ్బంది కలుగకుండా కేసింగ్ విధానంలో ఐరన్ చట్రాలతో కాంక్రీట్ వేశారు. వర్టికల్ లిఫ్ట్ బ్రిడ్జిలో ఒక బోల్టును వాడకపోడం విశేషం. వెల్డింగ్‌తోనే నే జోడించారు. వంతెన మొత్తాన్ని స్కాడా సెన్సర్లతో లింక్ చేయగా.. గంటకు 58 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తే స్కాడా సెన్సార్లు ఆటోమేటిక్‌గా వంతెనను మూసివేస్తాయి. మత్స్యకారుల పడవలు, నేవీ, పోర్టుల నుంచి వచ్చే ఓడలు వంతెనను దాటాల్సి వచ్చిన సమయంలో సిబ్బంది దిమ్మెల వద్ద ఏర్పాటు చేసిన గదుల్లోకి వెళ్లి రిమోట్ ద్వారా వంతెన లిఫ్టని ఆపరేట్ చేస్తుంటారు.



## ప్లాస్టిక్ రహిత తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం

- ఆ దిశగా సర్కారు ఆలోచన చేయడం శుభపరిణామం
- శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్ : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి , పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి కలుషితం అవుతున్నాయని ఆయన చెప్పారు . ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా తెలంగాణ ప్రభుత్వం జూట్ బ్యాగుల వాడకంపై అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టిందని , ఇది శుభపరిణామమని ఆయన తెలిపారు . శుక్రవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ , సీఎస్ శాంతి కుమారి... శాసన మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి జ్యుట్ బ్యాగ్‌ని అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా ఈ వ్యాఖ్యలు చేశారు.

## డీలిమిటేషన్‌పై అందరం ఒకే మాటపై ఉందాం

- దీని వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం
- ప్రస్తుతమున్న నియోజకవర్గాలనే కొనసాగించాలి
- ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల సంఖ్యను పెంచాలి
- శాసనసభలో సీఎం రేవంత్ తీర్మానం
- ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ



**హైదరాబాద్**
కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల దీన్ని వ్యతిరేకిస్తూ అందరం ఒకే మాటపై ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం శాసనసభలో ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలనీ, రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయని గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదని ఆయన వివరించారు. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్ల నిలిపేశారని తెలిపారు. డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందన్నారు. ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని ఆ సమావేశంలో తీర్మానం చేశారని చెప్పారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను మాజీ ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారని తెలిపారు. ఈ ప్రక్రియపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారనీ, అయితే దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందనీ, డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం పెట్టిన తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని సీఎం ఈ సందర్భంగా కోరారు. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు శాసనసభ నియోజకవర్గాలను పెంచలేదన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే సిక్కిం, జమ్మూ కశ్మీర్ నియోజకవర్గాలను పెంచారని తెలిపారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లను కేంద్రం పెంచలేదని విమర్శించారు.

24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయని వివరించారు. కానీ కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ నిధులు వస్తున్నాయని వాపోయారు. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా వస్తోందని సీఎం ఈ సదర్భంగా పేర్కొన్నారు.

## తెలంగాణలో మరిన్ని క్రీడా పోటీలు

- భావి ఛాంపియన్లను తీర్చిదిద్దడమే తెలంగాణ లక్ష్యం
- జాతీయ కరాటే పోటీలను ప్రారంభించిన శివసేనారెడ్డి
- నేడు హాజరుకానున్న సీఎం రేవంత్




హైదరాబాద్ : భావి ఛాంపియన్లను తీర్చిదిద్దే క్రమం లో తెలంగాణ ప్రభుత్వం వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి అన్నారు.గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న నాలుగో కియో జాతీయ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒలంపిక్స్ తో పాటు అనేక అంతర్జాతీయ పోటీలో చిన్న చిన్న దేశాలు పత కాలు సాధిస్తుంటే, 130 కోట్ల జనాభా కలిగిన భారతదేశం పత కాల పోటీలో వెనకబడిపోవడం బాధాకరమని అన్నారు. అంచలంచలుగా క్రీడాభివృద్ధి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సాధించే లక్ష్యంతోనే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారు ఇస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రం మరిన్ని జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదిక కానుందని ఆయన అన్నారు. తెలంగాణ గ్రామాల్లో కూడా అందుబాటులో ఉండే క్రీడ కరాటే అని, ఆత్మరక్షణకే కాక స్వీయ నియంత్రణకు కూడా కరాటే దోహదం చేస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ కరాటే అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కీర్తన్ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే పోటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ, తెలంగాణ కరాటే డూ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పలువురు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు హాజరుకానున్నారు.

## తెలంగాణను దగా చేసిన మోడీ సర్కార్

- తమ మాట వినకపోతే నిధులివ్వబోమంటూ చెప్పడం దారుణం
- కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కేటీఆర్



హైదరాబాద్ : శాసనసభలో ద్రవ్యవినియమ బిల్లుపై శుక్రవారం ప్రసంగించిన బీఆర్ ఎస్ సభ్యుడు కేటీఆర్... కేంద్ర ప్రభుత్వంపైన విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపైన విరుచుకుపడిన కేటీఆర్%ా% 2014 నుంచి తెలంగాణ పట్ల అనుసరిస్తున్న వివక్షపైన విమర్శలు గుండెల్ని తాకేలా ఉన్నాయి. ఏర్పడిన దశాబ్ద కాలంలోనే అభివృద్ధిలో మెరుపు వేగంతో దూసుకుపోయిన రాష్ట్రం తెలంగాణ అని ఆయన గర్వంగా చెప్పారు. స్వల్ప కాలంలోనే ఇంత ప్రగతి సాధించడం మనందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు.అభివృద్ధి పథంలో మెరుపు వేగాన్ని సంక్షేమ పథకాల విషయంలో మానవీయ కోణాన్ని ఆవిష్కరించి కేసీఆర్ గారు తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టారు అని కెటిఆర్ వివరించారు. పరిపాలనలో కొత్త ఒరవడిని ప్రణాళికలో రూపకల్పనలో సరికొత్త పంథాను అనుసరించడం వలన తెలంగాణ ముఖచిత్రం మారింది ప్రజల బతుకులు బాగుపడ్డాయి అని ఆయన స్పష్టం చేశారు. 2014 నుంచి 202 వరకు రాష్ట్రాల స్వయం సమృద్ధి వాటి ఆదాయాలను చూస్తే భారతదేశం మొత్తంలో 17.57%తో భారతదేశం లోనే అగ్ర భాగాన నిలబడ్డ రాష్ట్రం తెలంగాణ అని ఆర్బిఐ చెప్పింది అని ఆయన గుర్తు చేశారు.

**తెలంగాణ ప్రగతినే మా ప్రథమ లక్ష్యం**

అధికారంలో ఎవరున్నా తెలంగాణకు మేలు జరగాలి తెలంగాణ ప్రజలు బాగుండాలన్నదే మా పార్టీ లక్ష్యం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత ఆ బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు ఎలాంటి ప్రణాళికలు ఎలాంటి విధానపర నిర్ణయాలు తీసుకున్నారు చూసుకొని దాని ప్రకారం రాష్ట్రానికి వచ్చే వాటా ఎంతో చూసుకొని కేంద్ర ప్రాధాన్యత క్రమాన్ని అర్థం చేసుకొని రాష్ట్రాలు బడ్జెట్ ప్రవేశపెడతాయి అని ఆయన వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయం పై ఒక్క మాట కూడా లేకపోవడం విషాదం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లుగా తెలంగాణకు కేంద్రం దగా గత పదిహేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణను ఎలా దగా చేస్తుందో చెప్పి ఉంటే బాగుండేది అని కెటిఆర్ అన్నారు. ఇండియా ఇస్ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్ అని అంబేద్కర్ గారి రాజ్యాంగంలో ఉంది. రాష్ట్రాలు లేకుంటే కేంద్రం లేదు అందుకే ఎన్టీఆర్ గారు కేంద్రం మిద్య అన్నారు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వాలు చెప్పినట్టు వింటేనే పైసలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకం అని ఆయన ఆరోపించారు.

**కేంద్రం మోసంపైన కాంగ్రెస్ మౌనం**

కేంద్ర వైఖరి పై మాటమాత్రమైన నిరసన తెలుపలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. మొన్నటి కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అన్న పదమే లేదు ఢిల్లీ బీహార్ ఎన్నికల కోసమే ఆ బడ్జెట్ ప్రవేశపెట్టారు అన్న విమర్శలు వచ్చాయి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎనిమిది మంది ఎంపీలు బిజెపి 8 మంది ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణకు కేంద్ర బడ్జెట్లో గుండుసున్నానే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కొట్లాడకపోతే కేంద్రం మన మాట వినదు. మేము కలిసి వస్తాం అని కెటిఆర్ ప్రకటించారు.

# సంపాదకీయం

## నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాట్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం.

బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే.

# మెట్రో నగరాల్లో పెరుగుతున్న "సహజీవన పిజీ కల్చర్"



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రో నగరాల్లో ఇప్పటికే "సహజీవన సంసారాలు(లివిన్ రిలేషన్‌షిప్)", "డేటింగ్ కల్చర్స్", "సిచువేషన్‌షిప్ రిలేషన్స్" లాంటి పాశ్చాత్య పోకడలు పెరిగిపోవడం చూసన్తా నిన్నటి తరం ఆశ్చర్యపడితున్నది, తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నది. మహానగరాల్లో విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువత జనాభా దినదినం పెరగడం జరుగుతోంది. డిజిటల్ యుగపు యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం క్రమంగా పెరుగుతున్న వేళ నేడు మెట్రో నగరాల్లో మరో అంకానికి తెరలేస్తున్నది. దీనినే ఆధునిక పరిభాషలో "కో-లివింగ్ పిజీ (పేయింగ్ గెస్ట్) కల్చర్" అని పిలుస్తున్నాం. మహానగరాల్లో స్టూడెంట్స్, యువ ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడంతో గృహ వనరులు, హాస్టల్ వసతులు తగ్గుతూ, మరో సంస్కృతికి తెర లేస్తున్నది. యువత అభిరుచులకు అనుగుణంగా "సహజీవన పేయింగ్ గెస్ట్ (లేదా నగదు చెల్లించే అతిథి)" లేదా "కో-లివింగ్ పిజీ రూమ్"లు నేడు పుట్టుకురావడం చూస్తున్నాం.

సహజీవన పిజీ గదుల సదుపాయం:

మహానగరాల్లో చదువుతున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న 20 నుంచి 30 ఏండ్ల వయస్సు కలిగిన యువతీయువకులు పూర్తి స్వేచ్ఛను, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాలను గడపడం లాంటి విషయాలు పరిగణనలోకి తీసుకుని మహానగర భవన యాజమాన్యాలు లేదా వ్యాపారవేత్తలు లేదా ఔత్సాహికులు సహజీవన పిజీ గదులను నడపడం, వాటికి క్రమంగా ఆదరణ పెరగడం జరుగుతున్నది. ఒక్కొక్కరికీ తమకు ఇష్టమైన వారితో ఒకే రూంలో కొన్ని నెలలు లేదా ఏండ్లు తమ జీవితాలను గడపడం నేటి కల్చర్ అయిపోయింది. ఇలాంటి సహజీవన పిజీ అకామడేషన్ లాంటి విలాసవంతమైన సదుపాయాలతో గృహ వసతులు అందుబాటులోకి రావడం, వీటికి యువత నెలకు ?20,000 నుంచి ?45,000 వరకు కిరాయి చెల్లించడం జరుగుతున్నది.

వల్గర్‌గా మారుతున్న కో-లివింగ్ పిజీ కల్చర్:

మంచి సదుపాయాలు కలిగిన ఒకే రూంలో ఇద్దరు యువకులు లేదా ఇద్దరు యువతులు లేదా వివాహం కాని ఒక యువకుడు ఒక యువతి ఒకే గదిలో సహజీవన పిజీ సౌకర్యాలను పొందడం చూస్తున్నాం. ఇలాంటి కో-లివింగ్ పిజీ గదుల్లో అసాంఘిక కార్యకలాపాలకు కూడా ఆస్కారం ఉండడం, కొన్ని సందర్భాల్లో పోలీసుల దీవెనలు కూడా అందడం, మరి కొన్ని సందర్భాల్లో అవసరమైన యువకులకు "అమ్మాయిలను ఏర్పాటు చేయడం (అరేంజ్ ఏ గర్ల్)" లాంటి వసతులు కూడా ఇలాంటి గదుల్లో జరుగుతున్నానే వార్తలు వింటున్నాం. సహజీవన పిజీ గదుల్లో ఉచిత వైఫై, టివీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ లాంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధిక మొత్తంలో డబ్బు లాగడం జరుగుతోంది. కరోనా కాలం నుంచి పెరిగిన ఇలాంటి సంస్కృతులతో తల్లిదండ్రులకు దూరంగా యువత విచ్చలవిడిగా, అపరిమిత స్వేచ్ఛతో పెళ్లి ముందే ఆడ మగ కలిసి ఒకే గదిని పంచుకోవడం, అన్ని రకాల అనుభవాలను పొందడం సాధారణంగానే జరుగుతోంది.

కో-లివింగ్ పిజీ కల్చర్ ద్వారా ఎక్కువ కాలం పాటు యువత ఒకే గదిలో సహజీవనం చేస్తూ తమ తమ పనులను చేసుకుంటూ, హద్దులు లేని పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నేటి యువత పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు పెడుతూ భారతీయ సంస్కృతి, సంస్కారం, శీలం లాంటి పదాలను పరిహాసం చేయడం ఆక్షేపణీయం. ఇలాంటి విపరీత ధోరణి పెరగడంతో రానున్న రోజుల్లో యువత మరే విచిత్ర ప్రపంచంలోకి అడుగుపట్టనున్నారో అంటూ నిన్నటి తరం పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై


దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు. పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటాచలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఇతని విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవపిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లై"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఈ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి,



దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. ఆ శిలాఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. "%ఎవతీవ శ్రీఅవ్ ష్ట్రవ తీవఝఱఅం శీట +శీశీశ్రీఝజూఝశ్రీఅవఅ ఝఎజూఝఅఝ, ష్ట్రవ +ఘ్వ నెవవజూవతీ, ఖష్ట్రశీ ఖష్ట్రఱశ్రీవ నవటవఅఎఱఅస్త్ర ఖశీ ఎఱఅఎబ ఖశీఎవఅ ఝస్త్రుఝఱఅర్ ఝ జూఝతీఎ శీట జుబతీశీజూఝఅ ంశీశ్రీఎఱవతీం అఝతీ్ ష్ట్రవ +బఝఎఝశ్రీ తీవర్ ఝఎజూ ఝం ంష్ట్రశీ ఎఎ శీఅవ శీట్ ష్ట్రవఎ శీఅ రావ్ఞశీఎవతీ 4, 1893. ఎవ ఎఱవఎ ష్ట్రవతీవ శీఅ రావ్ఞశీఎవతీ 5. =ఝఱంవఎ ఎఎ జుబతీశీజూఝఅ ఝఅఎ ×అఎఝఅ ఝఎఎఱతీవతీం%" స్మారకచిహ్నం ఏర్పాటు, తమకు అవమాన కరమని కొందరు బ్రిటీష్ అధికారులకు తోచి, స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నం నెలకొల్పేందుకే నన్న సంగతి వ్రాసి వుండడం కారణాలతో ఏమీ చేయలేక పోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరియైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు. హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916-17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు. కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు. కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు. ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇతడిని రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.

# వినియోగ దారుల హక్కుల పట్ల అవగాహన అవసరం

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు..అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30




రోజులకు బదులుగా 45 రోజులుగా కాల వ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.



# పూసల్ పాడ్ లో సిసి రోడ్లు ప్రారంభం .



మరికల్ మండల మార్చి27(వుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని పూసలపాడు గ్రామంలో గురువారం సిసి రోడ్లు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేటా కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ ప్రారంభించారు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 12 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందని ఇవి ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి గారి కృషితో ఈ పనులను ప్రారంభించామని ఆయన అన్నారు ఇవేగాక ఒక్క సంవత్సరంలో మరికెళు ృ మండలానికి వివిధ గ్రామాలకు కోట్ల కొద్ది రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుండి ఎన్నో పనులు చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమాని కి ఆర్ ఐ సుధాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ మండల నాయకులు హరీష్ పూసలపాడు కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారెడ్డి కృష్ణారెడ్డి రామాచారి జనార్దన్ రెడ్డి సత్యనారాయణ రామకృష్ణారెడ్డి జంగిడి రవి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కస్తూర్ బాగు పాఠశాలకు పైప్ లైన్ ప్రారంభం




మరికల్ మండల మార్చి27(వుదయం ప్రతినిధి): పరిధిలోని పసుపుల గ్రామంలో కస్తూరిబాగు బాలికల పాఠశాలకు మంచినీటి కోసం పైపులైన్ గురువారం కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ప్రారంభించారు విద్యార్థినులకు పాఠశాలకు మిషన్ భగీరథ నీళ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని అందుకు ఆరు లక్షల 50 వేల రూపాయలతో పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు హరీష్ కాంగ్రెస్ కార్యకర్తలు గోవర్ధన్ రామకృష్ణారెడ్డి రామకృష్ణ పెంట మీది సత్యము తో పాటు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం- బోల్గం నరేందర్ గౌడ్



ఊర్కొండ మార్చి27(వుదయం ప్రతినిధి): ఈరోజు ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్లు పని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన మాధారం గ్రామస్తులు.రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని సుస్థిరమైన పాలనతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉంటుంది అని నరేందర్ గౌడ్ అన్నారు....ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పాల్గొని హర్ష వ్యక్తం చేస్తూ ఎంపీ డికె అరుణమ్మా ధన్యవాదములు


# పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేసిన యువశక్తి యూత్ సభ్యులు



%జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పోనకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన యువశక్తి యూత్ సభ్యులు సౌండ్ సిస్టంను ఉచితంగా అందించారు. గురువారం రోజున మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం పదిహేను వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టమ్ ను ప్రధానోపాధ్యాయుడు కే.రాజేశం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, శేఖర్, తిరుపతి, సురేష్, సాయి, ప్రవీణ్, ప్రణీత్ సతీష్, దయాకర్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను బకాయిలు వెంటనే చెల్లించండి

**వన్ టైం సెటిల్ మెంట్ క్రింద పన్ను పై వడ్డీ 90% మినహాయింపు**
**మున్సిపాలిటీ కమిషనర్ సైదులు**



అలంపూర్ మార్చి 27 (వుదయం ప్రతినిధి) మార్చి నెలాఖరులోగా ఇంటి పన్నులు, కుళాయి పన్ను, వాణిజ్య, వ్యాపార పన్నులు మొత్తం కట్టి పట్టణాభివృద్ధి సహకరించాలని మున్సిపాలిటీ కమీషనర్ సైదులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను బకాయి పై గల వడ్డీని 90% మినహాయింపు చేస్తూ జి.ఓ.ఆర్ టి. నెంబర్ 154 తేదీ 25/3/2025 ద్వారా వెసులు బాటు కల్పించింది. కావున పట్టణ ప్రజలు వెంటనే మీ బకాయి గల ఇంటి పన్నును ఆన్లైన్ లో కానీ, సంబంధిత బిల్ కలెక్టర్లకు కానీ, కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో కానీ, చెల్లించి రశీదు పొందగలరని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# నాటకాలు ప్రజలను చైతన్యం చేస్తాయి

## నాగర్ కర్నూల్ ఏస్ఐ గోవర్ధన్





నాగర్ కర్నూల్, మార్చి 27(వుదయం ప్రతినిధి) సాహిత్యం,నాటకాలు సత్యం, ధర్మం, న్యాయం లను ప్రభోదిస్తాయని, ప్రజలను చైతన్యవంతులను చేస్తాయని నాగర్ కర్నూల్ పట్టణ ఎస్ఐ కే గోవర్ధన్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో కేసరి కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవ కార్యక్రమం కేసరి కళా వేదిక అధ్యక్షుడు వెంకటపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పురాణా ఇతిహాసాలు, నాటకాలు, కళలు సాహిత్యం తదితర అంశాలని మనుషులను సక్రమమైన మార్గంలో మంచి ఆలోచన భానాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. సాహిత్య సాంస్కృతిక, కళాకారులు, రంగస్థల నటులు ప్రజలు తమ విద్య ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమాజ అభివృద్ధికి ఆలోచనలకు ప్రతిరూపంగా ఉంటారని ఆయన కొనియాడారు. రంగస్థల నటులు గ్రామాలలో కూడా నాటకాలు విరివిగా ప్రదర్శించి ప్రదర్శించాలని,ఆందులో పెడతొవపడుతున్న యువతను మెల్కొనే విధంగా వుండాలని అన్నారు. కవులకు, కళాకారులకు నా పక్షాన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనీయర్ రంగస్థల కళాకారులు విష్ణుమూర్తి, కేశవాచారి, నాగేశ్వరరావు, సాయి బాబ గౌడ్ ,రామకృష్ణ, మల్లేశం, మల్లాజీ , పరందాముల తో పాటు పలువురు కళాకారుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, కవి ఎదిరేపల్లి కాశన్న సీనియర్ కళాకారులు విష్ణుమూర్తి, విజయ్, జీకే వెంకటేష్, బాస వెంకటేశ్వర్లు,, సౌభాగ్య లక్ష్మి ,జయమ్మ, సంస్థ కోశాధికారి ముచ్చర్ల దినకర్ తో పాటు వాలిబాల్ వారీయర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మీరు ఇంటి మీదకు వచ్చి అడిగే హక్కు ఉందా, ఒత్తిడి చేసే హక్కు ఉందా: మందా సైదులు





మధిర,మార్చి27(వుదయం ప్రతినిధి)మధిర మండలంలోని పలు గ్రామాలలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు వాయిదాలు చెల్లించమని ఇంటి మీదకు పదేపదే వెళ్లి నలుగురు ఐదుగురు కలిసి ఒత్తిడి చేసే హక్కు ఉందా అని ప్రశ్నించారు.
గురువారం స్థానిక ఎంప్లాయిస్ కాలనీ నందు కొంగల జ్యోతి అను గృహిణి మధిర పట్టణంలోని ఐరిప్ ఫైనాన్స్ బ్యాంక్ నుండి గత 17 నెలల క్రితం లోన్ తీసుకున్నారు. ఇప్పటివరకు 15 వాయిదాలు చెల్లించారు. 16వ వాయిదా చెల్లించటానికి కొద్ది రోజులు టైం అడిగారు. ఒప్పుకొని ఐరెడ్ బ్యాంక్ సిబ్బంది వారి ఇంటి మీదకు వెళ్లి డబ్బులు వెంటనే చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. పదేపదే ఫోన్ కాల్స్ చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఆమె కొడుకు అయిన కొంగల దీపక్ ను మీరు చనిపోయిన పర్వాలేదు మా డబ్బులు కట్టండి అంటూ ఇబ్బంది పెడుతున్నారని, ఇంటి మీదకు వచ్చి పరువు తీస్తున్నారని సమస్య తెలుసుకొనేందుకు వెళ్లిన సిపిఎం పార్టీ బృందం ముందు తమ కష్టాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐ రిప్ ప్రైవేట్ ఫైనాన్స్ యాజమాన్యంతో చర్చల సందర్భంగా కొంగల జ్యోతి కుటుంబం ఒక్క నెల మాత్రమే వాయిదా చెల్లింపుకు రెండు రోజుల సమయం అడిగిందని తమకు టార్గెట్ సకాలంలో పూర్తి కావాలని ఇంటి వద్దకు వచ్చి అడుగుతున్నామని సదరు ఫైనాన్స్ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా మందా సైదులు మాట్లాడుతూ ఫైనాన్స్ కంపెనీలకు వినియోగదారుల ఇంటి మీదకు వెళ్లే హక్కు లేదని, పదేపదే ఫోన్ చేసి వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేసే హక్కు లేదని,అప్పు ఉన్న విషయం బహిరంగంగా వారి గౌరవ మర్యాదలకు భంగం కలిగించడం అవుతుందని అన్నారు.వినియోగదారులు సకాలంలో వాయిదాలు చెల్లించకపోతే వారికి కంపెనీలు అపరాధ రుసుములు వసూలు చేస్తున్నాయని వాయిదాలు చెల్లించడంలో జాప్యం జరిగితే దానికి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆ మేరకు సంస్థలకు లాభం జరుగుతుంది. అయినప్పటికీ ఫైనాన్స్ కంపెనీల వేధింపులు పెరుగుతున్నాయి. తట్టుకోలేని వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వేధింపులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన అమౌంట్ ని చట్ట ప్రకారం వసూలు చేసుకునే హక్కు కలిగి ఉన్న కంపెనీలు చట్టాన్ని ధిక్కరించడం సరైనది కాదని అన్నారు. ఈ వేధింపులపై పోలీస్ శాఖ జోక్యం చేసుకొని హరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు తేలపోలు రాధాకృష్ణ మండల నాయకులు వడ్రానపు మధు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం



మధిర మార్చి 27 (వుదయం ప్రతినిధి) ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రాయపట్నం రోడ్డు నందు గల షాది ఖానా నందు గురువారం రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం జరిగినది. పట్టణము,మండలం నందుగల 400 పేద ముస్లింలకు పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు మధిర మండల తహసిల్దార్ కె. రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ బాధ్యులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం తరఫున మధిర నియోజకవర్గస్థాయిలో వివిధ సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు ముస్లింలలో ముస్లిం సమాజంలో ఐక్యతను సాధించే టందుకు అందరూ కలిసికట్టుగా ఉండాలని ముస్లింలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలిపినారు. ముస్లింలలో నిరక్షరాస్యత అధికంగా ఉన్నదని మన పిల్లలను చదివించి వారిని ఉన్నత స్థానాలకు చేరే విధంగా మన ప్రయత్నాలు చేయాలని అన్నారు. ముస్లిం ఐక్య సంఘం ముస్లిం సోదర సోదరీ మణులలో దీన్ మరియు దునియా జ్ఞాన వ్యాప్తి కొరకు కృషి చేస్తుందని అందుకోసం ముస్లిం సోదరు లందరూ తాము చేసే ఈ సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలని వారి యొక్క సహాయ సహకారాల తోటి మరిన్ని ఎక్కువ సేవా కార్యక్రమాలు అందించగలమని తెలియజేసినారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్) ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శులు జనాబ్ సయ్యద్ కరీం మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సహాధ్యక్షులు మొహమ్మద్ జమీర్ జనాబ్ నజీమ్ సైదులు హైదర్, జాకీర్ హుస్సేన్, షేక్ మహబూబ్ సుభాని మొదలైన వారు పాల్గొన్నారు.


## అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద పనులు జరగలేదని ఆరోపణ అవాస్తవం

- ఇప్పటికే డెబ్బది మూడు వేల రూపాయల పనులు పూర్తయినవి
- పరకాల ఎంపీడీవో

పరకాల, మార్చి 27(వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పథకం కింద పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభించలేదని ఆరోపణ చేయడం అవాస్తవమని పరకాల ఎంపీడీవో తెలిపారు. బుధవారం ప్రచురితమైన వార్త తమ పరువు పోయే విధంగా ఉందని ఆయన వాపోయారు. పరకాల పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికే లక్ష రెండు వేల రూపాయలకు నిధులు మంజూరు అయినావి, వాటికి సంబంధించిన పనులు 73000 రూపాయలవి పూర్తి చేశామని, దానికి గాను 73000 బిల్లులు చెల్లించామని ఆయన తెలిపారు. మిగతా పనులు త్వరలో పూర్తి చేస్తామని వివరాలు ఎంపీడీవో తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ఉల్లంఘన...

**1970 మరికల జెడ్ లో ఉన్న సర్వే నెంబర్లు మాయం...**
**సమాచార హక్కు చట్టం సెకండ్ ఆపిల్ వెళ్తున్న... జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**



వెంకటాపురం మార్చి 27 (వుదయం ప్రతినిది) సమాచార హక్కు2005 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పూనెం సాయి డిమాండ్ చేశారు.గురువారం నాడు పాత్రికేయుల ముఖాముఖి సమావేశంలో జి.ఎన్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రసంగిస్తూ.వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామమైన మరికల (జెడ్) గల కొన్ని సర్వే నెంబర్ లపై ఫిబ్రవరి 27న సమాచారం హక్కు 2005 చట్ట ప్రకారంగా 1970 నుండి నేటి వరకు సమాచారం హక్కు ద్వారా అడుగుతే 2011 నుండి రికార్డు ఉన్నాయని చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.రెవిన్యూ కార్యాలయంలో 1970 రికార్డు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదే సర్వే నెంబర్లు గతంలో ప్రభుత్వ భూమి అయినప్పటికీ ప్రస్తుత కాలంలో అది ఒక గిరిజనేతరుడి కబంధ హస్తాలలో ఉందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో 1970 నుండి రెవిన్యూ రికార్డు ఏమైందని ఆయన మండిపడ్డారు. దీనిపై గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెకండ్ అప్లికు వెళ్తామని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత రెవెన్యూ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టాన్ని కూని చేస్తూ గిరిజననేతర్లకు అక్రమ పట్టాలు చేస్తూ అధికారులకు డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మరికాల జెడ్ అక్రమ పట్టాలపై త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.

# మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులకు 5 లక్షలు. ఎంపీల్ ఏడ్స్ 2024-2025 2 లక్షలు శంకుస్థాపన చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఊర్కొండ మార్చి27(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు ఊరుకొండ మండలంలో ఊరుకొండ మండల కేంద్రంలో గద్వాల జేజమ్మ పాలమూరు పార్లమెంటు సభ్యురాలు భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ నిధుల ద్వారా 5 లక్షలు ఊరుకొండ మండల కేంద్రంలో సిసి రోడుకు మరియు 2 లక్షలు మొత్తం 7 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పేదల పెన్నిధి నాగర్ కర్నూల్ జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. ఎంజేర్ మాట్లాడుతూ గత కొంత కాలం నుండి ఎన్నో పార్టీలు ఎంపీలుగా గెలిచారు కానీ హైదరాబాదు ఢిల్లీకే పరిమితమయ్యారు ఎంపీ గారు అంటే పల్లెల్లో ప్రగతి పల్లెను అభివృద్ధి చేసే పతంలో నడిపించే విధంగా ఉన్నటువంటి మన జేజమ్మగారు మనకు ఎంపీ కావడం మన అదృష్టం రానున్న రోజుల్లో కూడా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసి అభివృద్ధి పథంలో గ్రామాలను ఉంచేలా చూస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మండల నాయకులు ఆంజనేయులు మాజీ సర్పంచులు మాజీ వార్డు మెంబర్లు ధర్మేందర్ రెడ్డి శివయ్య లక్ష్మణ్ కుమార్ గౌడ్ సందీప్ కుమార్ బండి మల్లేష్ కొమ్ము శ్రీను రాచకొండ గోపి ఆంజనేయులు ఆంజనేయులు సంఘపగౌడ్ జగదీష్ గౌడ్ హరీష్ అనిల్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# కొత్త రేషన్ కార్డుల జారీ ఎక్కడ?

## బిజెపి పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి



అలంపూర్ మార్చి 27 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరూ ఎంతగానో ఎదురు చూస్తోంది కొత్త రేషన్ కార్డులకే. ఎందుకంటే పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను సేకరించింది. కొంతమంది ఆన్‌లైన్‌లో కూడా అప్లై చేసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి కొత్తగా పెళ్లయినవారు ఉమ్మడి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డ్ నుంచి పేర్లు తొలగిస్తేనే కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ను ప్రామాణికం చేయడంతో కొత్తకార్డుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలం నుంచి కొత్త కార్డులు అందించకపోగా మార్పులు చేర్పులు నోచుకోని పరిస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చినా, రాజకీయ ప్రకటనలే తప్ప సరైన స్పష్టత ఇవ్వడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సైతం రేషన్ కార్డ్ ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేసుకుంటే ఉన్న నాలుక ఊడిపోయిన చందంలా మారినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కొత్తగా వివాహం అయినవారు రేషన్ కార్డ్ పొందేందుకు, తమ తల్లిదండ్రులతో ఉన్న తమ పేర్లను తొలగించు కున్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొత్తవి రాకపోగా, ఉన్న పాత రేషన్ కార్డ్ లో పేరు డిలీట్ కావడంతో ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, తదితర గ్యారంటీలతో పాటు తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం సైతం పొందలేకపోతున్నామని యువకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం ఎలా ఉన్నా, కనీసం ఆ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా అవకాశం లేకపోవడంతో పేదవారు నష్టపోతున్నారని అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలను మోసగిస్తున్నారు. ఇలాగే ప్రజలను మోసగిస్తే, గత బి.ఆర్.ఎస్ కు పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మాచారి, జి.రఘు, జింకాలి వెంకటేష్, జి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను సత్కరించిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పులి చంద్రమౌళి.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 27 వుదయం ప్రతినిధి: రాజపేట మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రకర్ అనిత ను గురువారం రాజపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి బృందం శాలువాతో సత్కరించారు. రాజపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఛాంబర్ లో అభినందనలు తెలుపుతూ సత్కరించగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, జగదీష్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం కోసమే కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం : ఎంఈఓ



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కొత్తపేట (బి) లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను మండల విద్యాధికారి ఎన్.విజయకుమార్ ప్రారంభించారు.గురువారం ఉదయం ఆయన ఆ పాఠశాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.

అయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు పాఠాలు త్వరగా అర్థం అవ్వడానికి ఏఐ కంప్యూటర్ల ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఇఫ్తార్ విందు!



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు కళాశాల క్యాంటీన్లో ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ముస్లిం సోదరులు 45 రోజులపాటు పవిత్రంగా జరుపుకునే పండుగలలో రంజాన్ చాలా ముఖ్యమైందని. కళాశాలలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని హిందూ ముస్లిం, క్రిస్టియన్ సాంప్రదాయాలను గౌరవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ . అసీం ఇక్బాల్, డాక్టర్ ఫిరోజ్, ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్ కళాశాల బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : ట్రాఫిక్ పై ఆటో డ్రైవర్లకు నియమ నిబంధనలపై అవగాహన కల్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామారావు తెలిపారు. న్యూ శాయంపేట శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎస్సై ట్రాఫిక్ పోలీస్ రామారావు తో అవగాహన సదస్సులో పాల్గొనడం జరిగినది, ప్రతి డ్రైవరు యూనిఫాము, లైసెన్సులో కలిగి ఉండవలెనని కోరారు. ప్రతి డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన చెప్పారు. ఆటో డ్రైవర్లు మద్యం త్రాగకూడదని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డ్రైవర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం...

**ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు...**
**అవ్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స...**



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ భవ్యశ్రీ అను బాలిక రాధ ధర్మరాజుల కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అవ్ని ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిత్స ప్రారంభించారు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు 80 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి రఘు లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## సర్పంచుల ముందస్తు అరెస్ట్



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) సర్పంచులకు వచ్చే పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చెయ్యాలని మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ కోరారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా వారిని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం స్పందించి సర్పంచ్ లకు వచ్చే బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ లు సంతోష్, రవి ఉన్నారు.

## నేడే దమ్మపేట వారపు సంత నిర్వహణకు వేలం పాట

మార్చి 27 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మార్చి 28వ తేదీ శుక్రవారం రోజున దమ్మపేట గ్రామ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకి వారపు సంత నిర్వహణ కోసం వేలం పాట నిర్వహిస్తామని పంచాయతీ అధికారులు ప్రకటించారు. 2025-26 వ ఆర్థిక సంవత్సరం గాను ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ వేలం పాట షరతులు ఏమనగా వేలంపాటలో పాల్గొనేవారు దమ్మపేట గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదని, వేలం పాటలో పాల్గొనే వ్యక్తి దారావతు కింద ఐదు వేల రూపాయలు చెల్లించి పాటలో పాల్గొనాలని అన్నారు, ప్రభుత్వం నిర్ణయించిన 95000 వేల మద్దతు నుండి వేలం ప్రారంభమవుతదని, పాల్గొనే వ్యక్తి వెయ్యి రూపాయల వ్యత్యాసంతో వేలంపాటలో పాట పాటకు పలకాలి అన్నారు. పాడు కున్న వ్యక్తి డిపాజిట్ తో కలిపి 80 శాతం సొమ్మును 24 గంటల్లో పంచాయతీ వారికి చెల్లించాలి, ఒకవేళ చెల్లించని యెడల డిపాజిట్ అమౌంటు తిరిగి ఇవ్వబడదు అని తెలియజేశారు. మిగిలిన 20 శాతం వేలం పాట సొమ్మును అక్టోబర్ 31 లోపు చెల్లించే లోపు దీనికి గాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రెండు చెక్కుల పై సంతకాలు చేసి పంచాయతీ వారికి సమర్పించాలి అన్నారు. 100 శాతం సొమ్మును చెల్లించని వారి పై,సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆరు రోజులలో వేలంపాట పాడిన కౌలుదారు 200 రూపాయల జుడిషియల్ స్టాంపు పై అగ్రిమెంటు వ్రాయించి, రిజిస్టర్ చేయించి పంచాయతీ వారికి ఇవ్వాలి అన్నారు. ప్రతి మంగళవారం సంతలో పెట్టిన షాపుల వద్ద నుండి జతపరచిన షెడ్యూల్ లోని రేట్ల ప్రకారం పాట పాడిన కౌలుదారు పాట హక్కు పొందిన తేదీ నుండి రుసుములు వసూలు చేసుకునే హక్కు ఇవ్వబడతది అన్నారు అధిక రేట్లు వసూలు చేసిన కౌలుదారు రద్దు చేయబడుతుంది అని, వేలము జరుగు సమయంలో ఎట్టి కారణమూ చూపకుండా వేలము మొత్తమును ఆపుటకు, వాయిదా వేయుటకు గ్రామ పంచాయతి కి పూర్తి అధికారము కలదు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతి ప్రజలు వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

## 29వ తేదీన సర్వసభ్య సమావేశం

జయశంకర్ భూపాలపల్లి మార్చి 27(వుదయం ప్రతినిధి) ఈనెల 29వ తేదీన మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ముఖ్యకార్య నిర్వహణఅధికారి కుమ్మరి రాజబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మహాదేవపూర్ మండలంలోని రైతులందరూ పాల్గొనాలని కోరారు సర్వసభ్య సమావేశంలో 2024 -25 సంవత్సరం వరకు కొనసాగిన ఆర్థిక లావాదేవీల ఆమోదం గురించి 2023- 24 సంవత్సరంలో జరిగిన ఆడిట్ నివేదిక ఆమోదం గురించి రైతులకు నూతనంగా స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణాలు ఇచ్చుట గురించి వాయిదా మీరిన చిరు వ్యాపారుల మహిళా సంఘాల స్వల్పకాలిక రుణములపై లీగల్ చర్యలకై చర్చలు జరిపి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు.

## నర్సంపేటలో బార్ అసోసియేషన్ ఎన్నికలు.

**అధ్యక్షుడిగా కొడదల సంజయ్.**
**ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి.**
**కోశాధికారిగా దాస్యం రంగనాథ స్వామి.**





నర్సంపేట మార్చి27(వుదయం ప్రతినిధి): నర్సంపేట లో బార్ అసోసియేషన్ 2025 - 26 ఎన్నికలు సంవత్సరం కాలంనకు నిర్వహించినారు. అధ్యక్షుడుగా కొడిదేల సంజయ్ కుమార్, ఉప అధ్యక్షుడుగా కొంగరీ రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి, విజయం సాధించినట్లు తెలిపారు. మొత్తం బార్ అసోసియేషన్ లో 39 ఓట్లు ఉండగా 35 మంది ఓట్లు వినియోగించుకున్నారని ఎన్నికల అదికారులు కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి తెలిపారు. 2025 - 2026 జనరల్ బాడి అధ్యక్షుడుగా కొడిదేలా సంజయ్ కుమార్, ఉప అధ్యక్షుడుగా కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి,సహాయ కార్యదర్శి గా కాంసాని అశోక్, కోశాధికారిగా దాస్యం రంగనాథస్వామి, ఈసీ మెంబర్స్ గా బొడ్డుపెల్లి అజయ్, లావుడ్య తిరుమాల్ చౌహాన్, ఎం.ప్రభాకర్, ఎం.ఎం కృష్ణ లను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల విజయసాయించిన అభ్యర్థులకు భారతదేశం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిమూలం శ్రీనివాసరావు దశ దిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు




మధిర మార్చి 27 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో బంజారా కాలనీ నందు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు దశ దిన ఖర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో అందరితో కలిసి చురుగ్గా పాల్గొనె ఆదిమూలం శ్రీనివాసరావు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు, కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,మొండితోక సుధాకర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, టీవీ రెడ్డి వివిధ హొదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## కోదాడలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం

**కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి.**



కోదాడ టౌన్ మార్చి 27(వుదయం) కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు,కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ఎంతో కాలం సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు అనుసరిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా పెన్షనర్లు సంఘంలో చేరి సామాజిక సేవా కార్యక్రమల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘు వరప్రసాద్, శోభ , భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవనంలో సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ను రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ను శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 25 % రిబేట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం



గద్వాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

## ఎస్పీని క మర్యాదపూర్వకంగా కలిసి మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు మెట్ పల్లి నూతన సీఐ గా అనిల్ కుమార్ బదిలీపై వచ్చిన విషయం తెలిసిందే ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలువగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ను ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు

## వ్యవసాయ శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో దాదాపు 6వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పండించారని మొక్కజొన్న పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

# వాటర్ పైప్ లీకేజీ పనుల పరిశీలన... మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వాటర్ సప్లై లీకేజీ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో వాటర్ లీకేజీ లేకుండా మంచినీరు కలుస్తాం కాకుండా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగాలని ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సిబ్బందిని ఆదేశించారు మిషన్ భగీరథ నల్ల నీరు పట్టుకోకుండా రోడ్డుపై వదిలేసినచో ఆ నల్లాలను డిస్కనెక్షన్ చేయాలని ఆదేశించారు నల్లా బిల్లు కట్టని వారు వెంటనే కట్టాలని తెలియజేశారు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వహించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కమీషనర్ టీ మోహన్ తో పాటు ఇన్చార్జి సానిటరీ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గాలు ఎన్నిక



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జన్నారం,పొన్కల్,అక్కపెల్లి గూడెం ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామాల వ్యవస్థాపకులు ఎరుకల రాజుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మహ్మద్ అలీం తెలియజేశారు.గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్,అధ్యక్షులుగా తాల్లపెల్లి రాజేష్, ఇంచార్జి గా హైమద్ పాషా, ఉపాధ్యక్షులు గా మహ్మద్ సమీర్, కట్లకుంట గంగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, శేఖర్, సింహరాజు, దుమల్ల లింగన్న, ప్రధాన కార్యదర్శి బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందూ, మణికంఠ ప్రచార కార్యదర్శి జునూగూరి లక్ష్మణ్, హబీబ్ ,కార్యదర్శి కలీమ్, కట్లకుంట సురేష్, రాసమల్ల అశోక్, కోశాధికారి మగ్రిపెల్లి అంజయ్య, అధికార ప్రతినిధి కిరణ్ సింహరాజు, మేడిషెట్టి రవికుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి సాదిక్ గుండారపు రాజేష్, ముఖ్య సలహదారులు బొయిని శేఖర్, బట్టల రాకేష్ గౌడ్, బొంతల లక్ష్మణ్, సలహాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా, కార్యవర్గ సభ్యులు ఉప్పు వేణు కొండ గోపాల్ గుండా ప్రశాంత్ ముత్తంగి మహేశ్ షకీర్ ను నియమించారు.ఆ గ్రామ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవ్సరాలుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతూ ఎన్నో సేవా కార్యక్రమల్లో ముందుంటున్న వారికి పదవులు దక్కడం అభినందనీయమని సీనియర్ ఉద్యమ నాయకులు దుమల్ల ఎల్లయ్య, మెరుగు సత్యగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, ఖాదర్ ఖాన్, లింగం, అంజన్న లు అన్నారు.

### విజయ శ్రీ సూపర్ మార్కెట్ ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



యాదాద్రి భువనగిరి /మార్చ్ 27 వుదయం పతినిధి :-మోత్కూర్ లో విజయ శ్రీ సూపర్ మార్కెట్ ని గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ ప్రోపైటర్ ధబ్బేటి విజయ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత,మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య,కాంగ్రెస్ ,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గుండగొని రామచంద్రు, జంగ శ్రీను,నాయకులు నాగార్జున రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు,మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



యాదాద్రి భువనగిరి/మార్చ్ 27 వుదయం పతినిధి:- మోత్కూర్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించారని %చీూఖ×% మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ.. 6 వేల కోట్లతో ప్రారంభించిన రాష్ట్రంలోని అర్హులైన యువకులకు 50 వేల నుండి 4లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చుని అన్నారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారని వివరించారు. ఈ పథకాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ది పొందనున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్. మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష నాయకులు నిమ్మల రమేష్ పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి ఒక సంవత్సర కఠిన కారాగార జైలు శిక్ష....

**4 వేల రూపాయల జరిమానా...**

కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) వరకట్న వేధింపు కేసులో ఒకరికి ఒక సంవత్సరం కఠిన కారాకార జైలు శిక్షతో పాటు 4000 రూపాయల జరిమానా విధిస్తూ కోరుట్ల జే ఎఫ్ సి ఎం జడ్జి పావని తీర్పునిచ్చారు సిఎంఎస్ సబ్ ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం కోరుట్ల కు చెందిన రాములకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన యశోదకు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత అదనపు కట్నం తేవాలంటే రాములు తన భార్య యశోదను తరచూ వేధించేవాడు ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పలు పంచాయతీలు సైతం జరిగాయి అయినప్పటికీ రాములు మారకుండా మరోసారి తన భార్యను వేధించడంతోపాటు 2016 జూన్లో అదనపు కట్నం కోసం వేధిస్తూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయగా బాధితురాలు కోర్టు ద్వారా కోరుట్ల పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ తన వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతోపాటు నాలుగువేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి పావని తీర్పునిచ్చారు

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేకరి) నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం మండలం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,వ్యవసాయ అధికారిని సంగీత అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం నందు నకిలీ ప్రత్తి విత్తనాల కట్టడి పై వివిధ ప్రభుత్వ శాఖలు,ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలను అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.డీలర్స్ తప్పనిసరిగా రైతులకు ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు ఇవ్వాలని అన్నారు.పత్తి విత్తనాలు, గ్లై ఫోసేట్ గడ్డి మందు బయట జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద నిఘా ఏర్పాటు చేశామని తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బిక్ లాల్,ఆర్ ఐ లు భానుచందర్, గంగరాజ,వ్యవసాయ విస్తరణ అధికార్లు ఎం.త్రిసంధ్య,ఎన్ డి అక్రముల్లహ,కే.దివ్య,కే.లవన్ క్రిష్ణ,ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

### గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావాలని నరసింహునికి పూజలు



ధర్మపురి మార్చ్ 27( వుదయం విలేఖరి ) చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావాలని కోరుతూ గురువారం ధర్మపురికి వాస్తవ్యులు,అభిమాని విశాఖడీ లర్ రేణిగుంట. ప్రసాద్ ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థా నంలో ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివేక్ కు మంత్రి పదవి రావాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు.

# తాడిచెట్టు నుండి పడిన కల్లుగీత కార్మికుని పరామర్శించినలిమండల అధ్యక్షులు మహేందర్ గౌడ్

జనగాం / మర్చి 27 వూదయం ప్రతినిధి: జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కేంద్రానికి చెందిన గంగాదేవి నరసింహులు %వా/ వా% పోశయ్య రోజు వారి వృత్తిలో భాగంగా బండ శ్రీశైలం వారి బాయి దగ్గర తేదీ 24/03 /2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలు జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ కు తీసుకుపోయారు. చికిత్స పొందుతూ ఈరోజు డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన నరసింహులు ను ఈరోజు పరామర్శించిన. కల్లుగీత కార్మిక సంఘం లింగాల ఘణపురం మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ .జిల్లా కార్యదర్శి



బాల్నేవెంకట మల్లయ్య మండల ఉపాధ్యక్షులు బుశిగంపల సమ్మయ్య కార్యదర్శులు , కూటిగంటి రమేష్, టి సి ఎస్ అధ్యక్షులు బోయిన స్వామి, ఉపాధ్యక్షులు బెజ్జం ఆంజనేయులు, కార్యదర్శి ఎడ్ల తిరుపతి, గంగదేవి లక్ష్మయ్య ,బోయిని శివకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంతు, ఎడ్ల మల్లేశం, బోయిని జంపి, బోయిన మల్లేశం, ఆకుల నరసింహులు,వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నడుముకు మోకాళ్ళకు తలకు బలమైన గాయాలు తగిలిన అని చెప్పారు. అనంతరం బస్వగాని మహేందర్ గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు ఎక్కడో ఒకచోట తాడిచెట్టు నుండి పడి మరణించడం అంగవైకల్గా అవడం జరుగుతుంది. జనగామ జిల్లా కేంద్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి. కల్లుగీత కార్మిక కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని. ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం త్వరగా ఇచ్చి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ. అలాగే పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. వారితో కుటుంబ సభ్యులు గంగాదేవి రేణుక, అరుణ్ ,వైష్ణవి, పావని ,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి...

## : ఎన్ ఎం సి బిజెపి నాయకులు



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),భారతీయ జనతా పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ లో వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ముందు చూపు లేకపోవడం కాసులకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం ద్వారా నిజాంపేట్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ సదుపాయం లేకుండా ఎన్నో కమర్షియల్ బిల్డింగ్స్ నిర్మించటం జరిగిందని నిజాంపేట్ కమాన్ నుండి డిమార్ట్ వరకు రోడ్డుకు ఇరువైపులా వివిధ వర్తక షాపులతో పాటు రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపుల దగ్గరికి వచ్చే కస్టమర్స్ రోడ్డుపైన పార్కు చేయడం ద్వారా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా యాక్సిడెంట్లు అవుతున్నాయని రాజీవ్ గృహకల్ప, బండారి లేఔట్, ప్రగతినగర్ కు వెళ్లడానికి నిజాంపేట్ పాత గ్రామ పంచాయతీ రోడ్డును వాహనదారులు ఎక్కువగా ఉపయోగించుకోవటంతో ఆ దారిలో షాపులు రోడ్డు ఇరువైపులా ఆక్రమించి వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రోడ్లను ఆక్రమించిన షాపులను తొలగించి రోడ్డుపైన పార్కు చేసిన వాహనదారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఎన్ అర్ ఐ కాలేజ్ రోడ్డును అదేవిధంగా పాత గ్రామపంచాయతీ రోడ్డును వన్ వేగా రూపొందించాలని మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ని కోరడం వారు స్పానుకులంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకులు సచిన్ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం...

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చుకోవాలి...
- రైతులకు సరిపడా టార్పాలిన్ ఏర్పాటు చేసుకోవాలి...
- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత





జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) జిల్లా సమైక్యత కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత రాబోయే యాసంగి 2024 - 25 మరి ధాన్యం కొనుగోలు విషయంలో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశాన్ని అదనపు కలెక్టర్ బిఎస్ లతా ప్రారంభిస్తూ యాసంగి 2024-25 సీజన్ నందు జిల్లాలో 1,18,417 హెక్టార్ల వరి సాగు చేయడం జరిగిందని దీనికి 6,23,849 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు ఈ ఆసంగి సీజన్లో వరి ధర గ్రేడ్ ఏ 2320 కామన్ ధర 2300 సన్న రకం బోనస్ 500 కలవు ఈ సీజన్కు ఐకెపి 103 పేస్ 20073 మొప్మా ఒకటి మొత్తం 47 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగింది ప్రతి కొనుగోలు కేంద్రంలో రెండు ప్యాడి క్లీనింగ్ మిషన్స్ అందుబాటులో ఉండాలి. టోకెన్ పద్ధతి పాటించాలని రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని ఏ రోజుకు ఆరోజు ఎస్ ఏ కు చెక్ చేసి రికార్డు చేయాలని తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు పాటించి ప్రతి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులైన నీడ మంచినీరు తాత్కాలిక టాయిలెట్స్ సమకూర్చుకోవాలని విద్యుత్ కనెక్షన్ ఆన్లైన్ వసతి ఉండాలని ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు ఈ ఆసంగిలో 71 మిల్లులు ఉన్నందున ప్రతి రైస్ మిల్లులో 50 నుండి 60 అమాలీలను సమకూర్చుకోవాలన్నారు ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారీలను త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరపాలలో క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సహకార శాఖ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా సహాయ కమిషన్ లేబర్ డిపార్ట్మెంట్ జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి జిల్లా రవాణా శాఖ అధికారి పౌరసరపరల క్షేత్ర సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**కమిటీలో ఎమ్మెల్యే సంజయ్ కి స్థానం కల్పించాలి...**



కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) శాసనసభ సమావేశాల జీరో అవర్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ సమస్యలను సభలో లేవనెత్తిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో షుగర్ ఫ్యాక్టరీ ఉందని గత ప్రభుత్వం తదనంతరం ప్రైవేట్ ఫరం అయ్యిందని కేసీఆర్ 2014 - 15 లో ఒక సహకార సంఘం ఏర్పాటు చేసి షుగర్ ఫ్యాక్టరీ పై అధికారం రైతులకు ఇద్దామని ఆలోచన చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కమిటీని వేశాం అన్నారు గతంలో దివంగత ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ని కానీ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న తనను కానీ కమిటీలో చేర్చలేదు అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తండ్రి విద్యాసాగర్ రావు కూడా చెరుకు రైతుల పక్షాన నిర్వహణ దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు భవిష్యత్తులో రైతాంగానికి ఇబ్బందులు లేకుండా కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు అక్కడే చెరుకు రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కమిటీలు ఎమ్మెల్యేగా తనకు స్థానం కల్పించాలని కోరారు భవిష్యత్తులో రైతాంగ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల శాఖ మంత్రి త్వరగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు

# కొంపల్లిలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన...



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సి.సి రోడ్డు నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కావాలి గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం, అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దయాకర్ గుప్త తదితరులు పాల్గొనారు.

# ఎంఎంటిఎస్ ఘటనను

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

### – ఐద్వా నేతల డిమాండ్

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మార్చి27(వుదయం ప్రతినిధి): ఎంఎంటిఎస్ రైల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళపై అత్యాచారానికి ప్రయత్నించగా తనను కాపాడుకోవడానికి ఓ యువతి కొంపల్లి ప్రాంతంలో రైల్ నుండి దూకింది. ముఖానికి గాయంతోపాటు కుడి చెయ్యి ,పక్కటెముకలు విరిగిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న అమ్మాయిని ,తల్లిదండ్రులను గురువారం ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కెన్ ఆశలత పరామర్శించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అమ్మాయి తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు, తల్లిదండ్రులు కూలి నాలి చేసుకుని బ్రతుకుతున్నారు. అమ్మాయికి ప్రభుత్వ ఉద్యోగము, ఇవ్వాలని ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో ఖాళీగా వెళ్తున్న



ఎం ఎం టి ఎస్ రైల్లో ఆకతాయిలు ఒంటరిగా ఉన్న అమ్మాయిలపై వేధింపులు గత ఆరు, ఏడు నెలల నుండి జరుగుతున్నా.. ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని వారు ఈ సందర్భంగా విమర్శించారు. రైల్వే అధికారులపై ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలకు, అమ్మాయిలకు ఇంట్లో గాని ,బయట గాని ,గుడిలో గాని, రైల్లో గాని భద్రత కరువవుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కావున కేంద్ర ప్రభుత్వం రైల్వే లలో సీసీ కెమెరాలు పెట్టాలని, మహిళను వేధిస్తున్నప్పుడు రైలు ఆగిపోవడానికి ఒక బటన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు...

## మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల నరేష్....

అన్నపురెడ్డిపల్లి, మార్చి 27 : (వుదయం ప్రతినిధి )మండల పరిధిలోని నర్సాపురం(రాజపురం) గ్రామ పంచాయతీలో వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము అని పంచాయితీ కార్యదర్శి మోటర్లు రిపేర్ వుండటంతో ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుపోవడంతో ఎంపీడీవో మహాలక్ష్మి ఎంపీఓ షబనా స్పందించి వాటిని గురువారం రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు అందించడం జరిగింది.గ్రామంలో పంచాయితీ కార్యదర్శి పాషా ఎంతో ఉత్సాహంగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు ఏరులై పారుతున్న ముందస్తుగా నీటి సమస్య రాకుండా రెండు మోటర్లు రిపేర్ చేయించడం పట్ల గ్రామ ప్రజలుతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు ఆయనకు అభినందనలు తెలియజేశారు.గత వారం రోజులు క్రితం నీటి సమస్య గురించి ముందస్తు తీసుకోవాలని కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు వేముల





నరేష్ బాబు కోరగా అధికారులు మండలంలో నీటి సమస్య రాకుండా కదిలి రాజాపురం గ్రామంలో రెండు మోటర్లు రిపేర్ చేయించి ప్రజలకు నీటి సమస్య రాకుండా చేయడం అభినందనీయం మండలంలో నీటి సమస్య కోసం వెంటనే కదిలిన అధికార యంత్రాంగం మండలంలో వున్న ప్రధాన సెంటర్ లో గల చేతి పంపులు కూడా రిపేర్ చేయించి ప్రజలకు చేతి పంపు నీళ్ళు అందించాలని కోరుకుంటున్నాము.

# బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన...

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులు



జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పర్యటన అనంతరం మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు బీసీ కులాలలోని వీరముష్టి పిచ్చకుంట్ల దొమ్మర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు తమ కులం పేరు విద్యాలయాలు ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని వీరభద్ర పిచ్చగుంట్ల దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మెన్ పేర్కొన్నారు పరిశీలన అనంతరం ఈ విషయాన్ని 29 తేదీ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో అత్యంత పేదలను గుర్తించి అందులో వీరిని కూడా అర్హత ఉన్న వారికి వర్తింపజేయాలని వారికి కావాల్సిన కుల దృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి ఇబ్బందులు లేకుండా వెంటనే జారీ చేయాలని అధికారులకు ఆదేశించామని చైర్మన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా 75 కుల వృత్తుల వారికి అవకాశం కల్పించిందన్నారు ఆర్థికంగా లేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యేల ఈ విషయంలో భాగం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు దొమ్మర వీర ముష్టి కులాలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2014లో తెలంగాణ ఏర్పాటయ్యాక 27 కులాలను ఆంధ్రా వాళ్లు అని తొలగించడం జరిగిందని వారిని కూడా బీసీలో చేర్చాలని మా కమిషన్ దృష్టికి వచ్చి కలవడం జరిగింది అఫిడెంట్ ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చామని తెలిపారు లోకల్ బాడీస్ ఎలక్షన్ల కోసం రిజర్వేషన్ల పెంపు 42 శాతం బీసీలకు ఈ మధ్యనే అసెంబ్లీలో ఆమోదం పొందినట్లు గుర్తు చేశారు జిల్లాలోని టిఆర్ నగర్ గాంధీ నగర్ పలు ప్రాంతాల్లో పర్యటించామని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ తిరుమలగిరి సురేందర్ రంగు బాల లక్ష్మి బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్. మాజీ గ్రామ పంచాయతీ సర్పంచుల అరెస్టు



వేంసూరు,మార్చి27, (వుదయం ప్రతినిధి) బి.ఆర్.ఎస్.పార్టీ తరపున నాడు గెలిచిన గ్రామ పంచాయతీ సర్పంచులు అయిన నేటి మాజీ సర్పంచుల ను గురువారం వేంసూరు పోలీసులు అరెస్టు చేశారు.వివరాలలోకి వెళితే పదవిలో వున్న కాలంలో గ్రామ పంచాయతీ లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుంటే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వుండే దానికి నాటి సర్పంచులు,గ్రామ పంచాయతీల కార్యదర్శులు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి పరిపాలన సవ్యంగా సాగించారు.ఇంతలో ఎన్నికల కోడ్ వచ్చి ఆ బిల్లులు మంజూరు కాకుండా ఆగిపోయాయి.తరువాయి సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి బిల్లులు మంజూరు చేయకపోవడంతో మాజీ సర్పంచులకు భారంగా మారింది.దీంతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో చర్చ చేయాలని కోరుతూ గురువారం నాటి సర్పంచులు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మండల పరిధిలోని చౌడవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గాయం రా%శీ%బాబు,చౌడ వరం తండా మాజీ సర్పంచ్ మూడు రాందాస్,లింగపాలెం మాజీ గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర రమేష్ లను అరెస్టులు చేశారు.

# దరఖాస్తుదారులకు ధృవ పత్రాలు వెంటనే ఇవ్వాలి...

## : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని, దరఖాస్తు చేసుకున్నవారికి తొందరగా వాటిని అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, బాచుపల్లి తహశీల్దార్, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, జక్కుల మల్లేష్,పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,

జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మా లో మరో సంచలనం.. "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2!!

## 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై ఈ షో మార్చి 29 న ప్రారంభం శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరించబోతోన్న స్టార్ మా

హైదరాబాద్,మార్చి27వుదయం ప్రతినిధి): పదహారు మంది సెలెబ్రిటీలు.. ఇద్దరు స్టార్ లీడర్స్.. ఒక ఎనర్జిటిక్ ప్రేజెంటర్.. ఒక సక్సెస్ ఫుల్ ఫార్మాట్.. గెలవాలనే పట్టుదల.. ఓటమి ని గెలుపుగా మలుచుకోవాలనే తపన.. ఒకే వేదికపైన ప్రేక్షకులకు వినోదం అందించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తే.. ? ఆ వేదిక పేరు, ఆ వేడుక పేరు "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్". ఇది స్టార్ మా అందించబోతున్న సరికొత్త షో. కిరాక్ బాయ్స్, కిలాడి గాళ్స్ హోరాహోరీగా పోటా పోటీగా తలపడబోతున్నారు. ఇది – అమ్మాయిలకీ అబ్బాయిలకీ మధ్య ఇంటరెస్టింగ్ వైల్డ్ ఫైర్.. తగ్గేదేలే అని పోటీ పడుతున్న టీమ్స్ తో కొత్త వార్ "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2. !!సినిమా, టీవీ రంగాల్లో తమదైన ముద్ర వేసిన సెలెబ్రిటీలు ఈ షో లో రెండు టీమ్స్ గా ఓ ఆట ఆడబోతున్నారు. అటు




అమ్మాయిలు, ఇటు అబ్బాయిలు ఛాలెంజెస్ తో ఒకరిని మించి మరొకరు సత్తా చూపించడానికి రెడీ అవుతున్నారు. గెలుపు కోసం ఎత్తులు, పై ఎత్తులతో ప్రేక్షకులను అలరించడానికి అన్ని అస్త్రాలు సమకూర్చుకుంటున్నారు. ఈ షో లో పాల్గొంటున్న ప్రతి కంటెస్టెంట్ ఒక్కో స్పెషల్ టాలెంట్ తో ఈ షో కి వస్తున్నారు. "ఎప్పటికీ.. నో కాంప్రమైజ్ " అనే యాటిట్యూడ్ తో ప్రతిఒక్కరు ఎదురు టీం తో తలపడబోతున్నారు.స్మాల్ స్క్రీన్ సంచలనం శ్రీముఖి ఎనర్జిటిక్ గా ఈ రెండు టీముల సమరాన్ని నడిపించబోతున్నారు. ఆర్టిస్టులను, సెలబ్రిటీ లను డీల్ చేయడంలో ఎంతో అద్భుతమైన సమయస్ఫూర్తి తో వ్యవహరించే శ్రీముఖి 16 మంది కంటెస్టెంట్స్ ని, ఇద్దరు లీడర్స్ ని బాలన్స్ చేయబోతున్నారు. ఈ షో లో ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ "కిరాక్ బాయ్స్" తరఫున లీడ్ చేయబోతున్నారు. ప్రెజెంటర్ గా, నటిగా తనకంటూ ఒక ఇమేజ్ సంపాదించుకున్న అనసూయ "కిలాడి గాళ్స్"కి ప్రతినిధిగా వుంటున్నారు. ఒకసారి గెలిచిన ఆనందంలో, దాన్ని ఈ సారి కూడా రిపీట్ చేద్దాం అనుకుంటున్న "కిరాక్ బాయ్స్", ఫస్ట్ సీజన్ ఓడిపోయిన అవమానంతో ఈ సీజన్ ఎలాగైనా కొట్టాలి అనే పట్టుదలతో రగిలిపోతున్న "కిలాడి గాళ్స్" మధ్య పోటీ చాలా చాలా ఇంటరెస్టింగ్ గా వుండబోతోంది.కిరాక్ బాయ్స్ గా ఈ షో లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు – మానస్, కాస్కో నిఖిల్, బంచిక్ బబ్లు, పృథ్వి, శివ్, ఇమ్మాన్యుయేల్, దిలీప్, సాకేత్. కిలాడి గాళ్స్ గా పోటీ పడబోతున్నవారు – హమీదా, రోహిణి, తేజస్విని మడివాడ, సుష్మిత, లాస్య, శ్రీ సత్య, దేబ్ జానీ, ఐశ్వర్య. 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై చేయబోతున్న సందడి, సంబరం తో ఈ షో మార్చి 29 న ప్రారంభం అవుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరిం.చబోతోన్న స్టార్ మా?.

# దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యుడిగా కంకల ఏలేందర్



యాదాద్రి భువనగిరి / మార్చి వుదయం ప్రతినిధి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మూటకొండూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కురుమ ముద్దుబిడ్డ డాక్టర్ కంకల ఏలేందర్ ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించినందుకు ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి, బిసి సంక్షేమ సంఘానికి ,కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించినందులకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

# తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా ప్రారంభమయిన వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి మార్చి 27 : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో గురువారం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కంకణ బట్టర్ భరత్ కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో మేష లగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవింద



నామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు. అనంతరం సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

# నిలకడగా పెద్దాపూర్ గురుకుల విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి...

కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన మెట్పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్ష తండ్రి కిరణ్ కుమార్ ఉదయం 10 గంటల 30 నిమిషాల అస్వస్థకు గురై కళాశాల ప్రిన్సిపాల్ ను ఇంతకు ముందు జరిగిన సంఘటనతో ఆందోళనలో ఉన్న విద్యార్థిని చూసి ప్రిన్సిపాల్ ఆర్డిఓ కి సమాచారం అందజేసే కోరుట్లలోని డాక్టర్ రవికిరణ్ పిల్లల ఆస్పత్రి కి రిఫర్ చేయడం జరిగింది అది చూసిన డాక్టర్ ఏదో చీమలు కరిస్తే వచ్చిన స్క్రాచేస్ లాగా ఉన్నాయని అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నారు విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉండడం వల్ల ఇంటికి పంపించారు ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన విద్యార్థిని పరామర్శించారు అయిలాపూర్ వైద్యాధికారి పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డాక్టర్ సమీనా పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది రాపర్తి హర్ష అనే విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు గురుకులంలో వైద్యాధికారి 56 మందిని స్కిన్ అలర్జీలు కడుపు నొప్పితో బాధపడుతున్న విద్యార్థులకు చికిత్స అందించారు పరిసరాలను శుభ్రం చేయవలసిందిగా ప్రిన్సిపాల్ కు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ సమీనా వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# కార్పొరేట్ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి..

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి...

### –తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్


ములుగు జిల్లా మార్చి27(వుదయం ప్రతినిధి): వెంకటాపురం, వాజేడు, కన్నాయ గూడెం మండలాల్లో నకిలీ మొక్కజొన్న ఫౌండేషన్ సీడ్ వల్ల నష్టపోయిన రైతులకు కార్పొరేట్ విత్తన కంపెనీల నుండి పరిహారం ఇప్పించి, విత్తన కంపెనీల పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు.గురువారం హైదరాబాద్ ఆర్ టి సి క్రాస్ రోడ్ వద్ద గల రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో టి సాగర్ మాట్లాడుతూ... పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు . ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు ,కన్నాయ గూడెం మండలాల్లో బహుళజాతి కంపెనీల ఏజెంట్లుగా ఉంటూ మొక్కజొన్న నకిలీ విత్తనాలు రైతులకు ఇస్తున్నారని అన్నారు . దీనివల్ల రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు 5,000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . నకిలీ సీడ్ విత్తనాల వలన మరణించిన వ్యక్తికి కంపెనీ 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేల ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలన్నీ ఒక్కో రైతుకు ఎకరానికి 2 లక్షల రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. అగ్రికల్చర్ అధికారులు సర్వే చేసి నష్టాన్ని అంచనా వేసింది 959 మంది రైతులు 2178.68 ఎకరాలలో నష్టం జరిగిందని అంచనా వేశారు. కంపెనీలకు సంబంధించి బేయర్ , మాన్సంటొ, హైటెక్, సింజంట, నూజివీడు, సిపి, పెన్నా, కావేరి, కంపెనీలకు సంబంధించిన విత్తనాలను వేశారు. ప్రతి సంవత్సరం వేసిన పంటలు నష్టం జరిగితే 85,000 నుండి 90 వేల వరకు కంపెనీలు నష్టపరిహారాన్ని ఇచ్చేది కానీ కంపెనీ ఏజెంట్లు(ఆర్గనైజర్ లు) గిరిజన రైతులకు పదివేల నుండి 30 వేల వరకు మాత్రమే నష్టపరిహారాన్ని ఇస్తూ మిగతా నష్టం సొమ్మును ఏజెంట్లే తీసుకునేవారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో నష్టం జరగడం వల్ల పై విషయాలన్నీ వెలుగులోకి వస్తున్నాయి. ఒక విత్తన ఏజెన్సీ ఏటునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్ట్రి బ్యూట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ యాక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతో మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వాలని,కాని విత్తన కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.

## మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాల్గవసారి ఎన్నికైన బోజెడ్ల పుల్లారావు



మధిర,మార్చి27(వుదయం ప్రతినిధి)మధిర బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా బోజెడ్ల పుల్లారావు ఎన్నికైనారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో మొత్తం 31 ఓట్ల గాను 19 ఓట్లు సాధించి ప్రత్యర్థి పల్లపోతు కృష్ణారావు పై 7 ఓట్ల తేడాతో విజయం సాధించారు.మొటమర్రి గ్రామానికి చెందిన బోజెడ్ల పుల్లారావు గతంలో మూడుసార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై గురువారం జరిగిన ఎన్నికల్లో నాల్గవ సారి గెలుపొందిన బోజెడ్ల పుల్లారావు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు బిల్డింగ్ కమిటీ సభ్యులు పుల్లారావును అభినందించారు.

## విద్యుత్ లైన్ మార్పిడి కోసం లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు పట్టు బడ్డ విద్యుత్ శాఖ ఏఓ



హైదరాబాద్,మార్చి27వుదయం ప్రతినిధి): విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవో ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్.సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు.తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ(%ూజదీ%) అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోని ఎవరైనా లంచం డిమాండ్ చేసేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

## ఘనంగా చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం




హైదరాబాద్,మార్చి27వుదయం (ప్రతినిధి): శివసేన గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణ గూడా శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం హిందూ సామ్రాజ్య దినోత్సవం, ప్రతి సంవత్సరం ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా జరుపుకుంటారు. ఛత్రపతి శివాజీహిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు. 1674 జూన్ 6న (జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి) రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారు. శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడు. ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవినాష్ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ కుమార్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గౌటి గణేష్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కరణ్ సూర్య వంశీ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన జాబ్ మేళా

### 43 మంది ఎంపిక



నాగర్ కర్నూల్ మార్చి 27(వుదయం ప్రతినిధి) ఎస్ కె ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా లోని బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో గురువారం నిర్వహించిన బాబ్ మేళా విజయవంతమైంది. హైదరాబాద్‌కు చెందిన ఎంఎన్ఎస్ ఎలక్ట్రానిక్ లో ఐఫోన్ మొబైల్ అసెంబ్లింగ్ ఆపరేటర్స్ గా పనిచేయుటకు నిర్వహించిన మేళాకు హాజరైన అభ్యర్థులను సంస్థ మేనేజర్ దక్షిణ మూర్తి,కో.ఆర్డినేటర్ లు రేణుక, సుబ్రహ్మణ్యం లు ఇంటర్వ్యూ చేశారు. ఎంపిక చేయాల్సిన ఉద్యోగానికి సంబంధించి అభ్యర్థుల నుంచి అవగాహన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు రీజనింగ్ పరీక్ష నిర్వహించారు. జాబ్‌మేళాకు 135 మంది నిరుద్యోగులు హాజరుకాగా, ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 43 మందిని ఎంపిక చేసి ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ దక్షిణమూర్తి మాట్లాడుతూ ఎంపికైన వారందరికీ 26 రోజులు పాటు ఉచిత వసతి, రవాణా మరియు భోజనం సౌకర్యం కల్పిస్తూ 17200 లు జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు, లైబ్రేరియన్, ప్లేస్ మెంట్ కో.కన్వీనర్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ,ఐ క్యూ ఎ సి కో.ఆర్డినేటర్ డాక్టర్ సుష్మ అభినందించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమ్య ,రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## తాగి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

వెల్దండ మార్చి 27 (వు దయం ప్రతినిధి) మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు

వివరాల్లోకెళ్తే గత సంవత్సరం డిసెంబర్లో వెల్దండ పోలీస్ వాహన తనిఖీ లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇస్లావత్ శ్రీను నివాసం భగత్ సింగ్ తాండా కల్వకుర్తి చెందిన వ్యక్తి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయగా అట్టి కేసు లో కల్వకుర్తి కోర్టు న్యాయ మూర్తి జాద కావ్య కేసు ను విచారించి ముద్దాయి కి 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు

## మృతిని చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు.



ఖానాపురం మార్చి 27 వుదయం ప్రతినిధి.మండల కేంద్రానికి చెందిన ఈనాడు విలేఖరి చలిగంటి కొమురయ్య ఇటీవలే మృతి చెందగా మృతుని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మృతుని తండ్రి చలిగంటి సాంబయ్య, గీతాంజలి డిజి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ కోలిశెట్టి పూర్ణచందర్ రావు, టిఆర్టియు మండల మాజీ అధ్యక్షుడు నెల్లూరి ప్రసాదరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, బిజెపి నాయకుడు తౌటి రమేష్, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాస ప్రవీణ్ కుమార్, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం

### –పలు అంశాలపై సమీక్ష సమావేశం

### డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి







ధర్మపురి మార్చి 27(వుదయం విలేకరి): పట్టణంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన డైరెక్టర్లతో సంఘ కార్యాల యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం లో సంఘం జమ ఖర్చుల గురించి, రైతులకు పంట రుణాల మంజూరు గురించి,రబీ వరి ధాన్యం కొనుగోలు వంటి అంశాల పై చర్చించారు .అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుముల .లావణ్య లక్ష్మణ్ మొదటిసారి సహకార సంఘం సమావేశానికి హాజరు కాగా శ్రీకాంత్ రెడ్డి,సంఘం డైరెక్టర్లు వారిని శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింలు, పిఏసీఎస్ ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం,డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, బలిజపెల్లి లింగన్న,జాజాల లక్ష్మీ,పెరుక రమేష్,కుమ్మరి రవి,నక్క రాజు, గుర్రాల పోషన్న,దాసరి రత్న, సహకార శాఖ అడాప్షన్ అధికారి బి రాము,సీఈఓ అయ్యోరీ రాజేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సంకల్ప హాస్పిటల్ కోదాడ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




కోదాడ రూరల్ మార్చి 27(వుదయం) సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండ గ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు కోదాడలో ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్ఓ కోటచలం




కోదాడ టౌన్ మార్చి 27(వుదయం) కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో నేడు శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ దశరథ నాయక్ తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం పరిశీలించారు. గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్ ,జీర్ణాశయం సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయ మనోరి, డాక్టర్లు, శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ ఉన్నారు.

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### మాజీ చైర్పర్సన్ సామినేని ప్రమీల.




కోదాడ టౌన్ మార్చి 27(వుదయం) కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మహిళా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ఉన్న ఏకైక మహిళా ఎమ్మెల్యే, ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం యాదగిరి,పెండెం వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, మధార్, షఫీ , సుబ్బారావు, కోటిరెడ్డి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన భౌతికశాస్త్ర జాతీయ సదస్సు




హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో 27-03-2025 న "ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సి ఐ ఎం ఎస్ ఎస్ ఈ ఈ -2025)" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్రం ఆచార్యులు, అకుట్ అధ్యక్షులు ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ శక్తి వనరులను అదాచేసే బ్యాటరీలు ,మైక్రో చిప్స్, పవర్ సేవింగ్ ఏ సీ లు ,బుల్లెట్ ట్రైన్స్ లాంటి ఆవిష్కరణలకు మెటీరియల్ సైన్స్ దోహద పడిందని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా కెడిసి ప్రిన్సిపాల్ డా. జి.రాజారెడ్డి మాట్లాడుతూ శక్తి వనరుల సంరక్షణ మరియు మానవ జాతి పురోభివృద్ధికి అవినాభావ సంబంధముందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సహజమైన ప్రకృతి ద్వారా ఉత్తేజితం చెంది విన్నూత్న పరిష్కార మార్గాల ద్వారా నూతన పరికరాలను సృష్టించి భావితరాల అవసరాలను తీర్చే మెటీరియల్ సైన్స్ అభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. సదస్సు కన్వీనర్ %డ% అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి. అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ సదస్సు కొరకు 120 పరిశోధన పత్రాలు రావడం గర్వించదగినదని తెలియజేస్తూ సదస్సు రిపోర్ట్ అందించారు. సదస్సు నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ కు ,సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . విశ్రాంత బౌతిక శాస్త్ర ఉపన్యాసకులు డా. శంకర్ నారాయణ సదస్సులో ప్రసంగిస్తూ ప్రకృతి ద్వారా స్ఫూర్తి పొంది వివిధ సాధనాలను సృష్టించి శక్తి వనరులను సంరక్షించు కోవాలని అన్నారు . తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సేషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. వారందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసారు. పోస్టర్ ప్రజెంటేషన్ లో ప్రతిభ కనబరచినవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. సహ సమన్వయ కర్త కవిత వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ శ్రీమతి ఈ. కవిత,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ,అధ్యాపకులు హెప్సిబా,ప్రవీణ్ కుమార్ ,సుజాత,మధు,యుగంధర్, సారంగపాణి,శ్రీనివాస్,రామకృష్ణారెడ్డి,రేణుక,సువర్ణరత్నమాల,సునీత,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,జ్యోతి, లక్ష్మీకాంతం,పద్మరాజు, రాంరెడ్డి,రమేశ్ కుమార్ ,రాజిరెడ్డి,రాజేశ్వరి,మమత,బాలరాజు,లకన్ సింగ్,సుభాషిణి,జ్యోతిర్మయి, రాజ్ కుమార్, మరియు భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అరెస్టులు చేయడం అప్రజా స్వామీకం



వెల్దండ: మార్చ్ 27 (వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులేనా అని బిఆర్ఎస్ నాయకులు పోలె అశోక్,మాజీ ఎంపీటీసీ,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో వెల్దండ పోలీస్ లు వారిని అరెస్ట్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య,సిరసనగండ్ల శేఖర్,అంజయ్య,సాయిలు,వెంకటయ్య,రవి,జగన్, తదితరులు ఉన్నారు



# బిజినెస్







## రూ.7,410 కోట్లతో మారుతి సుజుకి కొత్త ప్లాంట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ మారుతి సుజుకి భారత్‌లో తన మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల సామర్థ్యంతో హర్యానాలోని ఖరో?డాలో దీన్ని అందుబాటులోకి తేనుంది. ఇందుకోసం రూ.7,410 కోట్ల పెట్టుబడులను ఆ కంపెనీ బోర్డు ఆమోదించింది. ఇదే విషయాన్ని బుధవారం రెగ్యూలేటరీ సంస్థలకు తెలిపింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా మూడవ ప్లాంట్ నిర్మాణం చేయనున్నామని పేర్కొంది. 2024లో ఈ కంపెనీ 20 లక్షల పైగా వాహనాలను తయారు చేసి నూతన మైలురాయిని దాటింది. ఇందులో దాదాపు 60 శాతం హర్యానాలోని ప్లాంట్లలో తయారయితే, మిగిలిన 40 శాతం గుజరాత్ ప్లాంట్ నుంచి వచ్చాయని కంపెనీ తెలిపింది.

## ఫోన్‌పేలో కొత్త వాహనాలకు బీమా



న్యూఢిల్లీ : కొత్త వాహనాలకు బీమాను అందిస్తున్నట్లు ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్ పే తెలిపింది. కొత్తగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల కొనుగోలు చేస్తున్న వాహనదారుల కోసం ఇన్సూరెన్స్ ఆఫర్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. సరసమైన ధరకే, ఆన్‌లైన్‌లోనే ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. డీలర్‌షిప్ ధరలతో పోలిస్తే టూ–వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.4,000 వరకు, ఫోర్ వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.40,000 వరకు ఆదా చేయవచ్చని ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సిఇఒ విశాల్ గుప్తా తెలిపారు.

## టెల్కోలు మళ్లీ బాదొచ్చు..!

- రీచార్జ్ ధరలను పెంచొచ్చు
- ఇప్పటికే ఐదేళ్లలో ఆదాయం రెట్టింపు
- సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రిపోర్ట్



న్యూఢిల్లీ : టెలికం కంపెనీలు మరింత మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచే అవకాశం ఉందని సెంట్రమ్ ఇన్స్టిట్యూషనల్ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఆయా సంస్థలు తమ వినియోగదారుల సగటు రెవెన్యూ (ఎఆర్‌పియు) పెంచుకునే ప్రణాళికలోఉన్నాయని వెల్లడించింది. ఇంతక్రితం 2019 డిసెంబర్, 2021 నవంబర్, 2024 జులైలో టారీఫ్‌లను పెంచిన విషయాన్ని గుర్తు చేసింది. చార్జీల పెంపునతో వినియోగదారులపై భారం పెరిగింది. మళ్లీ పెంచడం ద్వారా మరింత భారం పడనుందని విశ్లేషించింది. అధిక చార్జీల కారణంగా కంపెనీలకు ఆదాయం మరింత సమకూరనుందని పేర్కొంది. సెంట్రల్ రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. టెలికం రంగంలో పోటీ తీవ్రత తగ్గింది. పెట్టుబడి, కస్టమర్ డేటా వినియోగాన్ని పరిగణలోకి తీసుకుంటే పరిశ్రమ రాబడి తక్కువగా ఉందని మోతీలాల్ ఓస్వాల్ గతంలో చెప్పింది. ఈ క్రమంలో రాబోయే సంవత్సరాల్లో కంపెనీలు టారిఫ్ ధరలను మరింత పెంచనున్నాయి. కాగా.. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించడానికి ఇప్పటికే ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాతోనూ చర్చలు జరుపుతుంది. స్టార్‌లింక్ మార్కెట్‌లో నియంత్రణ అడ్డంకులు, ధరల కారణంగా భారత్‌లో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

**తగ్గిన మూలధన వ్యయాలు..**

"గత ఐదేళ్లలో టెలికాం కంపెనీల ఆదాయం దాదాపు రెట్టింపు అయింది. కంపెనీల ఆదాయం మెరుగుపడుతోంది. నిర్వహణ ఖర్చుల స్థిరీకరణతో పాటు మార్జిన్స్ పెరుగుతున్నాయి. 5జి సేవలు వచ్చిన తర్వాత కంపెనీలు తమ మూలధన వ్యయాలను తగ్గించాయి. 4జి, 5జి వినియోగదారులు పెరుగుతున్న నేపథ్యంలో 2జి వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. రాబోయే ఐదారేళ్లలో ఈ సంఖ్య మరింత తగ్గనుంది. ప్రస్తుతం 25కోట్ల మంది 2జి సేవలను ఉపయోగిస్తున్నారు. ఈ విభాగంలో వొడాఫోన్ ఐడియా అత్యధికంగా 40శాతం, ఎయిర్‌టెల్‌కు 23శాతం వాటా ఉంది. ఇటీవల ఇంటర్నేషనల్ రోమింగ్, ఒటిటి సబ్‌స్క్రిప్షన్ వంటి సేవలు సైతం గణనీయంగా పెరిగాయి." అని సెంట్రమ్ రీసెర్చ్ పేర్కొంది. గతేడాది జులైలో భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు 28 శాతం వరకు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. మరోమారు పెంచడమంటే వినియోగదారులపై తీవ్ర భారం మోపడమేననే ఆందోళనలు వ్యక్తం అవుతోన్నాయి.

## మనిషి వధ కన్నా దారుణం పెద్ద ఎత్తున చెట్ల నరికివేత:సుప్రీం కోర్టు

అధిక సంఖ్యలో చెట్లను నరికివేయడం మనుషులను చంపడం కన్నా దారుణం అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అక్రమంగా నరికిన ప్రతి చెట్టుకు లక్ష రూపాయలు వంతున ఒక వ్యక్తికి కోర్టు జరిమానా విధించింది. రక్షిత తాజ్ ట్రెపీజియం జోన్‌లో 454 చెట్లను నరికిన ఒక వ్యక్తి అభ్యర్థనను న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరిస్తూ ఆ వ్యాఖ్య చేసింది. 'పర్యావరణం విషయంలో ఎటువంటి కనికరమూ ఉండరాదు. పెద్ద సంఖ్యలో చెట్లను కూల్చివేయడం ఒక మనిషిని వధించడం కన్నా హీనం' అని బెంచ్ పేర్కొన్నది. ఎటువంటి అనుమతీ లేకుండా నిర్దాక్షిణ్యంగా నరికివేసిన 454 చెట్లను తిరిగి పెంచడానికి లేదా అవి కల్పించిన హరిత వాతావరణాన్ని తిరిగి సృష్టించడానికి ఎంత లేదన్నా 100 సంవత్సరాలు పడతాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మథుర వృందావన్‌లోని దాల్మియా ఫార్మ్‌లో శివ్ శంకర్ అగర్వాల్ అనే వ్యక్తి 454 చెట్లను నరికినందుకు చెట్టుకు రూ. 1 లక్ష వంతున జరిమానాను సిఫార్సు చేసిన కేంద్ర సాధికార కమిటీ (సిఇసి) నివేదికను సర్వోన్నత న్యాయస్థానం ఆమోదించింది. అగర్వాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఆయన తన తప్పిదాన్ని అంగీకరించారని చెప్పగా, జరిమానా మొత్తాన్ని తగ్గించేందుకు కోర్టు నిరాకరించింది. సమీప ప్రదేశంలో మొక్కలు నాటడానికి అగర్వాల్‌ను అనుమతించాలని కోర్టు ఆదేశించింది. ఆయన ఆ పని చేసిన తరువాతే ఆయనపై దాఖలైన కోర్టు ధిక్కారం పిటిషన్‌ను పరిష్కరిస్తామని కోర్టు స్పష్టం చేసింది. తాజ్ ట్రెపీజియం జోన్ లోపల అడవి కాని భూమిలో, ప్రైవేట్ భూముల్లో చెట్ల నరికివేతకు ముందస్తు అనుమతి పొందే నిబంధనను తొలగించిన తన 2019 ఉత్తర్వును కూడా సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేసింది.

## విద్యుత్ మాయాజాలం

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపింది. కూటమి పార్టీలు, చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలో చార్జీలు పెంచలేదని, రాబోయే నాలుగేళ్లు భారం వెయ్యబోమని చంద్రబాబు నమ్మబలుకుతున్నారు. ఇది పచ్చి అబద్ధం. గత తొమ్మిది నెలల్లో రెండు దఫాలుగా రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు పెట్టింది. విద్యుత్ సంస్థలను మూడు ముక్కలు చేశారు. ఉత్పత్తి రంగంలో ప్రైవేటు సంస్థలను దించారు. విద్యుత్ చార్జీలు చెల్లించిన సంవత్సరం లేదా ఐదు సంవత్సరాల తర్వాత లెక్కలు చూసి, ఆదాయం కంటే ఖర్చులు పెరిగితే ఆ తేడాని జనం నుండే వసూలు చేసే సర్దుబాటు చార్జీల విధానాన్ని ఆనాడు ప్రవేశపెట్టారు. వాటినే ట్రూ అప్, ఆ తర్వాత సర్దుబాటు చార్జీలు (ఫ్యూయల్ పవర్ పర్చేజింగ్ కాస్ట్ ఎడ్జస్టమెంట్–ఎఫ్.పి.పి.సి.ఎ)గా పిలుస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీలను ఐదు సంవత్సరాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి లెక్కించి ఆ భారం మొత్తాన్ని నెల నెలా బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదం. అసలు కంటే కొసరు ఎక్కువప్రతి ఒక్కరి నెల విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వ బండారం బట్టబయలవుతుంది. బిల్లులలో నెలసరి వాడుకున్న విద్యుత్ యూనిట్లు, దానిపై వసూలు చేస్తున్న ఎనర్జీ చార్జీలు ఉంటాయి. నివాసాలకు యూనిట్ రూ.1.90 పైసల నుండి స్లాబు ప్రకారం పది రూపాయల వరకు వసూలు చేస్తారు. నివాసం కాని షాపులు, ఇతర సంస్థలకు అధిక స్లాబులు ఉంటాయి. ఈ చార్జీలలో పెద్ద మార్పులు లేవు. కానీ బిల్లులు మాత్రం పెరుగుతున్నాయి. ఇందులోనే మోసం ఉంది. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఆలస్యమైందనే సాకుతో రూ.25 సర్ చార్జీలు, ఇంకా ఆలస్యమైతే కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని మళ్లీ రీకనెక్షన్ చార్జీలు%ౌ%ఇవన్నీ వసూలు చేస్తున్నారు. మరోవైపు గత 32 నెలల నుండి 2014–19లో వినియోగించుకున్న విద్యుత్‌పై ట్రూ అప్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరో 4 నెలలు అవి కొనసాగుతాయి. ఇవి కాకుండా 2022–23, 2023–24 సంవత్సరాల్లో కట్టిన బిల్లులపై మళ్ళీ అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా వేశారు. అది బిల్లుల్లో కలుపుతున్నారు. 2026 నవంబర్ వరకు ఇవి కొనసాగుతాయి. ప్రతి నెలా గత నెలలో వాడిన కరెంటుపై యూనిట్‌కి 40 పైసలు చొప్పున మరుసటి నెలలో మరొక సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) వసూలు చేసి ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నది. ఒక్కొక్క యూనిట్‌కి ఆరు పైసలు వసూలు చేస్తున్నారు. నివాసం కాకుండా చిన్నా చితక వ్యాపారాలేగాక పెద్ద సంస్థలకు కూడా ఇప్పటి దాకా వసూలు చేస్తున్న యూనిట్‌కు 6 పైసలను ఒకేసారి 100 పైసలకు సుంకం పెంచారు. వైసిపి ప్రభుత్వం ఈ రకంగా పెంచితే కోర్టు నిలుపుదల చేసింది. కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి 100 పైసలు వసూలు చేయటానికి చట్టబద్ధత కల్పించింది. అంటే విద్యుత్ సుంకం ఒకే సారి 15 రెట్లు (1566 శాతం) పెంచింది. వేల కోట్లు దండుకుంటున్నది. ఇదే కాకుండా ప్రతి ఇంటిలో తనిఖీలు చేసి ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు, ఇతర గృహోపకరణాలు అదనంగా ఉన్నాయని సాకు చెప్పి అదనపు లోడ్ పేరుతో వేల రూపాయలు జనం నెత్తిన అదనపు లోడ్ చార్జీలు వసూలు చేయటం నిత్యకృత్యంగా మారింది. దానికి ఇప్పుడు రాయితీ ప్రకటించి, స్వచ్ఛందంగా మీరే వెళ్లి దరఖాస్తు పెట్టుకుని 50 శాతం కడితే చాలని ఇంకొక నాటకానికి ప్రభుత్వం తెరదీసింది. రైల్వేలు వాడే కరెంటు చార్జీలు పెంచడంతో రైల్వే ప్రయాణికులపై భారం పడింది. పరిశ్రమలలో తయారయ్యే సరుకుల ధరలూ పెరిగాయి. స్థానిక సంస్థలలో మంచినీరు, డ్రైనేజి, వీధిలైట్లపై కరెంటు చార్జీలు పెంచడంతో స్థానిక సంస్థలలో మళ్లీ పన్నులు పెంచుతున్నారు. విద్యుత్ ప్రత్యక్ష భారాలేగాక, పరోక్ష భారాలూ ఎన్నో వున్నాయి. విద్యుత్ భారాలు భరించలేక కొన్ని పరిశ్రమలు మూతబడుతున్నాయి. ఉపాధి దెబ్బతింటున్నది. అభివృద్ధి మందగిస్తున్నది. చార్జీలు పెంచలేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, నియంత్రణ మండలి, అధికారులు అందరూ నమ్మబలుకుతున్నారు. గత సంవత్సరాలలో వాడుకున్న విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి వసూలు చేయడం కాదా! కానీ ముక్కలు ముక్కలుగా దొంగ చాటున ప్రజల కళ్ళుగప్పి రకరకాల పేర్లతో జనం జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇది నూతన దోపిడీ. ప్రజలను మభ్యపరిచే కుట్ర. భారాలు లేవంటూనే ప్రజల ముక్కు పిండి వసూలు చేసే కుతంత్రం. ప్రజలు వీటిని గమనించి తిప్పికొట్టాలి.ముందుంది మొసళ్ళ పండగఇంతటితో ఆగలేదు. భవిష్యత్తులో మరిన్ని భారాలు పడనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యుత్ కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదేశాలు ఇచ్చింది. మోడీకి, కేంద్రానికి లొంగి గత వైసిపి ప్రభుత్వం షరతులకు లొంగింది. ఆ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అదానీ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు గత ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు ప్రతిఘటించారు. ఎన్నికలలో ఎజెండాగా మారింది. తాత్కాలికంగా పంపు సెట్లకు మీటర్ల బిగింపు ఆగింది. కానీ కార్యాలయాలకు కూటమి సర్కార్ స్మార్ట్ మీటర్లు బిగించింది. ఆ తరువాత చిన్న, మధ్యతరగతి వ్యాపారులు మొదలు అన్ని సంస్థలకు మీటర్లు బిగిస్తున్నది. తదుపరి 200 యూనిట్ల పైన వినియోగించే గృహాలన్నింటికీ ఈ మీటర్లు బిగిస్తారు. ఆ తదుపరి ప్రతి ఇంటికి మీటర్ బిగిస్తారు. ఇవన్నీ అదాని సంస్థకు చెందిన మీటర్లే. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారు. హైకోర్టులో టిడిపి నేతలు కేసు వేశారు. అదే కూటమి ప్రభుత్వం నేడు శరవేగంగా మీటర్లు బిగిస్తోంది. ఈ మీటర్ పేరుతో ప్రజలకు ఉరి తాళ్లు బిగిస్తున్నారు. సెల్ ఫోన్ తరహాలో ఈ మీటర్ ద్వారా ముందస్తుగా (ప్రీపెయిడ్) కార్డు వేసుకోవాలి. కొనుగోలు చేసిన విద్యుత్ వినియోగం ముగిసేలోపే మళ్ళీ రీచార్జ్ చేయించుకోవాలి. అంటే బిల్లులు ముందే చెల్లించాలి. ఎంత రేటు వేస్తారో మనకే తెలియదు. ఇంటికి వచ్చి రీడింగ్ చూడాల్సిన అవసరం లేదు. అంతా కేంద్రీకృతంగా అదాని కంపెనీ ప్రతి ఇంటికి కరెంట్ బిల్లు వసూలు చేస్తుంది. తక్షణమే ప్రీపెయిడ్ పద్ధతి రాకపోయినా మీటర్ల బిగింపు అంతా పూర్తయిన తర్వాత ఈ విధానం అమలు చేస్తారు. ఈ మీటర్ రేటు రూ.10 వేల పైనే ఉంటుంది. దీనిని 93 నెలల్లో, వాయిదాల పద్ధతిలో బిల్లులో కలిపి వసూలు చేస్తారు. ప్రభుత్వం తాజాగా 'టైమ్ ఆఫ్ ది డే' (టి.ఒ.డి) పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం కరెంటు అధికంగా వాడే సమయంలో యూనిట్‌కు అధిక రేటు వసూలు చేసే విధానం అమలు ముందుగా వ్యాపార సంస్థలకు ప్రారంభిస్తున్నారు. ఆ తర్వాత గృహాల నుంచి వసూలు చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు యూనిట్‌కు అదనంగా రూపాయి, రెండు రూపాయలు చెల్లించాలి. 24 గంటలను నాలుగు భాగాలుగా విభజించి, రకరకాల రేట్లు వసూలు చేస్తారు. వేసవి ఇతర సీజన్లలో మరింత రేట్లు ఎక్కువ ఉంటాయి. ఈ స్మార్ట్ మీటర్లు గంటగంటకు రీడింగ్ తీస్తాయి. ఏ సమయంలో, ఎంత రేటు ఉంటే అంతా మన బ్యాలెన్స్‌లో కట్ అయిపోతుంది. ఇదంతా దశలవారీగా చేస్తాయి. ప్రజలలో ప్రతిఘటన రాకుండా ముక్కలుగా అమలు చేస్తున్నారు. చారీలు పెంచలేదంటూనే ప్రజలను దోపిడీ చేయడానికి పాలకులు అనుసరిస్తున్న కుట్రలను గమనించాలి.తిలా పాపం తలా పిడికెడు?ఈ భారాలకు కారణం ఏమిటి? ప్రత్యామ్నాయం లేదా? కేంద్రంలో, రాష్ట్రంలో ఇప్పటివరకు పాలించిన పాలకుల విధానాలే ఈ భారాలకు మూలం. కేంద్రంలో మోడీ సర్కార్ విద్యుత్ రంగంలో దోపిడీని మరింత తీవ్రం చేసింది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు తీసుకువస్తోంది. విద్యుత్ రంగాన్ని అదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు కట్టబెడుతోంది. సబ్సిడీలను కుదిస్తోంది. ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అదే దారిలో నడిచింది. నేడు టిడిపి కూటమి సర్కార్ మరింత దూకుడుగా సాగుతోంది. ఈ సంస్కరణకు తానే ఆద్యుడినని చంద్రబాబు పదేపదే చెబుతుంటారు. సంస్కరణల ద్వారా చౌకైన, నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్తు లభిస్తుందని నమ్మబలికారు. 25 ఏళ్ల అనుభవం చూస్తే ఈ సంస్కరణలు విఫలమయ్యాయి. చార్జీలు తగ్గకపోగా మరింత పెరిగాయి. విద్యుత్ ఉత్పత్తి చేసే బడా కంపెనీలతో పాలకులు అధిక రేట్లతో, దీర్ఘకాలం పాటు సాగే ఒప్పందాలను (పి.పి.ఎ) చేసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, ఇంధనం, రవాణా అన్నీ కార్పొరేట్ కంపెనీల చేతిలో ఉన్నాయి. వారు అడ్డగోలుగా రేట్లు పెంచి విద్యుత్ భారాలకు కారకులవుతున్నారు. కరెంటు కోతలు, కొరత పేరుతో బహిరంగ మార్కెట్లో అప్పటికప్పుడు విద్యుత్ అధిక రేట్లు పెట్టి స్వల్పకాలిక కొనుగోళు చేసి రూ.వేల కోట్లు పాలకులు, ఉన్నతాధికారులు, బడా కంపెనీలు దండు కుంటున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు మొదలు మొత్తం సామాగ్రి రేట్లు పెంచేసి భారీ అవినీతికి పాల్పడుతున్నారు. ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ కొనుగోలు చేసి ప్రభుత్వ ధర్మల్ కేంద్రాలను మూత వేస్తున్నారు. ఉత్పత్తి తగ్గిస్తున్నారు. ఈ భారం ప్రజలపైనే వేస్తున్నారు. సోలార్, పవన ఇతర సాంప్రదాయేతర విద్యుత్ అంటూ అడ్డగోలు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత వైసిపి ప్రభుత్వం మోడీ ఒత్తిళ్లకు లొంగి రాష్ట్రంలో వ్యవసాయానికి అవసరమైన మొత్తం 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ అదాని సంస్థ నుండి కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెకీ) ద్వారా కొనుగోలుకు 25 సంవత్సరాల ఒప్పందం చేసుకుంది. ఆనాటి వైసిపి ప్రభుత్వ పెద్దలకు రూ.1750 కోట్లు లంచాలు ఇచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు సాక్ష్యాధారాలతో అమెరికా కోర్టులలో విచారణ జరుగుతున్నది. రూ.1.99 పైసలకు దొరికే సోలార్ విద్యుత్తును రూ.2.49 పైసలకు 25 ఏళ్లు అదే రేటు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం. పైపెచ్చు రాజస్థాన్‌లో తయారయ్యే విద్యుత్ రాష్ట్రానికి చేరుకోవటానికి ట్రాన్స్‌మిషన్, ఇతర అదనపు చార్జీలు పడతాయి. దీనివలన పాతికేళ్లలో లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల భారం జనం మీద పడుతుందని స్వయంగా చంద్రబాబు శ్వేత పత్రంలో ప్రకటించారు. కానీ ఇంత అవినీతి జరిగినా బహిరంగంగా, వెల్లడవుతున్నా కూటమి, చంద్రబాబు ఒప్పందం రద్దు చేయబోమని నిస్సిగ్గుగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గుతుందని, పెనాల్టీ చెల్లించవలసి వస్తుందని సాకులు చెబుతున్నారు. ఈ ఒప్పందం చెల్లదని ఈనాటి ఆర్థిక మంత్రి కేశవ్ ఆనాడు కోర్టులో కేసు వేశారు. అదే ఒప్పందాన్ని నేడు జగన్ అవినీతిని కాపాడుతున్నారు. మోడీ, అదానితో కుమ్మక్కు అవటంలో టిడిపి, జనసేన, వైసిపి అందరిదీ ఒకటే దారి. ప్రజలను వంచించటంలో వీరందరిదీ ఒకటే మాట. ఇదే కాదు హిందూజా అనే బడా కంపెనీకి విద్యుత్తు ఉత్పత్తి చేయకుండానే 1200 కోట్ల రూపాయలు అడ్డగోలుగా వైసిపి ప్రభుత్వం చెల్లించింది. చంద్రబాబు, పవన్ నోరు మెదపడం లేదు.

యాక్సిస్ అనే సంస్థ నుండి యూనిట్‌కు రూ.4.60 చెల్లించే సోలార్ విద్యుత్ కొనుగోలుకు తాజా ఒప్పందానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు మార్పు!



తిరువనంతపురం: కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026–27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

## 2,000 వీసా దరఖాస్తుల రద్దు



వాషింగ్టన్ : 2,000 వీసా దరఖాస్తులను రద్దు చేస్తున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. ఈ దరఖాస్తులన్నీ బాట్స్( ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్) నుండి వచ్చాయని పేర్కొంది. తమ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్లర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనున్నట్లు రాయబార కార్యాలయం పేర్కొంది. అనుబంధ ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపింది."భారత్‌లోని బాట్స్ నుండి వచ్చిన సుమారు 2,000 వీసా అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. మా షెడ్యూలింగ్ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్సర్‌ల పట్ల కఠినంగా వ్యహరిస్తాం. వెంటనే అమల్లోకి వచ్చేలా ఈ అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను నిలిపివేస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్



చెన్నై : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు.


ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## ట్రంప్ టారిఫ్ లపై జపాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు



టోక్యో: ఆటోమొబైల్ దిగుమతులపై 25% సుంకం విధించాలన్న వాషింగ్టన్ ప్రకటనను ఎదుర్కోవడంలో జపాన్ "అన్ని రకాలుగా" పరిశీలిస్తుందని ఆ దేశ ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా గురువారం అన్నారు. దిగుమతి చేసుకున్న కార్లు, తేలికపాటి ట్రక్కులపై 25% సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. రెండోసారి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ఆయన ప్రారంభించిన ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని విస్తృతం చేశారు. టారిఫ్(సుంకాలు)లపై ప్రధాని ఇషిబా మాట్లాడుతూ%ొ% అమెరికాలో గణనీయమైన మొత్తంలో జపాన్ పెట్టుబడులు పెడుతోందని, ఇది ఉద్యోగాలను కూడా సృష్టిస్తోందని పేర్కొన్నారు. అమెరికాలో అతిపెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్న దేశంగా జపాన్ ఉందని తెలిపారు. కాబట్టి అన్ని దేశాలకు ఏకరీతి సుంకాలను వర్తింపజేయడంతో తాము ఆశ్చర్యపోతున్నామని తెలిపారు.అమెరికాకు ఆటో ఎగుమతులపై ఆధారపడిన జపాన్ ఆర్థిక వ్యవస్థపై ఈ చర్య తీవ్ర దెబ్బను చూపుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, 2024లో జపాన్ అమెరికాకు చేసిన మొత్తం ఎగుమతుల్లో ఆటోమొబైల్స్ 28.3% ఉన్నాయి. అన్ని వస్తువుల ఎగుమతులలో ఇదే అత్యధిక శాతంగా ఉంది.

## స్వదేశీ ఆయుధాల కోసం రూ.6,900 కోట్లతో ఒప్పందాలు




ఢిల్లీ: భారత సైన్యం యొక్క కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడానికి భారత్ ఫోర్జ్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం ఢిల్లీలో దాదాపు రూ. 6,900 కోట్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 52 క్యాలిబర్ అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్స్ (ఎటిఎజిఎస్) మరియు హై–మొబిలిటీ 6ఐ6 గన్ టోయింగ్ వాహనాల సేకరణ కోసం ఈ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ సంతకంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 25లో ఇప్పటివరకు మూలధన సేకరణ కోసం మంత్రిత్వ శాఖ రూ 1.40 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలను పొందిందని ఒక ప్రకటనలో తెలిపింది.

సెక్రటేరియట్ భవనంలోని సౌత్ బ్లాక్‌లో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఎటిఎజిఎస్ ను భారత్ ఫోర్జ్, టిఎఎస్ఎల్ భాగస్వామ్యంతో పూణేలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డీఓ) యొక్క ప్రయోగశాల అయిన ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎఆర్డీఈ) దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసింది.ఒప్పందంపై సంతకం చేసిన సందర్భంగా,

ఈ ప్రాజెక్టును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన పూణేలోని ఎఆర్డీఈలోని ఎటిఎజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేసిన అపారమైన సహకారానికి గుర్తింపుగా ఆయనను రక్షణ కార్యదర్శి సత్కరించారని మంత్రిత్వ శాఖ ప్రకటన తెలిపింది.

## అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు.ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు.


ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై

కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ .. పోలీస్ సిబ్బందికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీస్ సిబ్బంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఈప్రాంతంలో పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఒజి) ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపడుతున్నారని అన్నారు.హీరానగర్ సెక్టార్‌లో ఆదివారం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి సుమారు 30 కి.మీ దూరంలో ఉన్న రాజీబాగ్‌లోని ఘాటి జుతానా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువైపుల నుండి కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు. పోలీస్ సిబ్బంది గాయపడ్డారని, మరింత సమాచారం తెలియాల్సి వుందని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సమయం : సంజయ్ రౌత్



న్యూఢిల్లీ : లోక్‌సభలో స్పీకర్ తనను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని స్పీకర్ తీరుపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ స్పందించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని సభలో మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించకపోతే ఏమనుకోవాలి. ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన సమయం. ప్రతిపక్షాన్ని నోరు మూయించాల్సి వస్తే పార్లమెంటును మీరెందుకు నిర్వహిస్తున్నారు? అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్షం ప్రజాస్వామ్య స్వరం.

మీరు ఆ స్వరాన్ని అణచివేస్తే.. ఏదో ఒకరోజు మీరే పార్లమెంటుకు తాళం వేస్తారు అని సంజరురౌత్ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## యుద్ధాన్ని ఆపండి' : గాజా వీధుల్లో ప్రజాందోళన

గాజా : ఇజ్రాయిల్ దురాక్రమణ మళ్లీ తీవ్రమవుతున్న గాజాలో యుద్ధాన్ని ముగించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో వందలాది మంది నిరసన తెలుపుతున్న వీడియో వైరల్ అవుతుంది. నిరసనకారులు హమాస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "యుద్ధాన్ని ఆపండి.. మాకు ఆహారం కావాలి.. మాకు శాంతి కావాలి.. హమాస్ నుండి బయటపడండి.. మా పిల్లల రక్తం విలువైనది" వంటి నినాదాలను లేవనెత్తారు. బాంబు దాడులు, హత్యలు, పారిపోయే జీవితంతో తాము విసిగిపోయామని నిరసనకారులు చెప్పారు. ఈ నిరసన ఇజ్రాయిల్, హమాస్, పాలస్తీనా అథారిటీ మరియు చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అరబ్ దేశాలకు వ్యతిరేకంగా జరిగింది. టెల్ అవీవ్‌తో సహా ఇజ్రాయిల్‌లో, ప్రభుత్వం మరియు ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాపై వైఖరికి వ్యతిరేకంగా తరచుగా నిరసనలు జరుగుతున్నాయి.దాడిని తీవ్రతరం చేస్తున్నప్పుడు గాజాలోని జైటౌన్, టెల్ అల్ హవా వంటి ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయమని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఈ ప్రాంతం నుండి సైన్యంపై క్షిపణి దాడి జరిగిందని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించారు.మిగిలిన 59 మంది బందీలను హమాస్ విడుదల చేసే వరకు దాడి కొనసాగుతుందని ఇజ్రాయిల్ హెచ్చరించింది.

అయితే, ఇజ్రాయిన్యం ద్వీపకల్పం నుండి పూర్తిగా ఉపసంహరించుకునే వరకు బందీ పరిస్థితి ఉండదనే దాని మునుపటి వైఖరికి హమాస్ కట్టుబడి ఉంది. బుధవారం గాజాలో ఇజ్రాయిల్ దాడిలో 38 మంది మరణించారు.

# చక్కని ఆరోగ్యం

## ఇందుకే, ఆవ గింజలను తినడం మంచిదని అంటారు!



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఆవగింజలను హిందీలో 'సార్సో' అని కూడా పిలుస్తారు ఇది సుమారుగా 5000 సంవత్సరాల క్రితం నుండి ఉన్నాయి. వీటిని ఎక్కువగా భారతీయ వంటకాలలో ఉపయోగిస్తారు. ఇది తెలుపు, నలుపు, గోధుమ రంగులలో మనకు అందుబాటులో ఉంది. ఈ వ్యాసంలో, ఆవగింజలను వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మేము రాశాము. ఆవగింజలు ఘాటుతో పాటు వెచ్చని ఉష్ణమును కూడా కలిగి ఉంటాయి, వీటిని వంటకాలలో ఉపయోగించడం వల్ల వేరువేరు రుచులను కలిగిస్తాయిఇవి ఆరోగ్య ప్రోత్సాహకమైన గ్లూకోసినోలేట్ అనే సిద్ధమైన సమ్మేళనమును కలిగి ఉంటుంది, ఇది విత్తనాలు ఉన్న ఎంజైమ్ ద్వారా ఐసోథియోసైనేట్లోకి విచ్ఛిన్నమవుతుంది. ఈ సమ్మేళనాలు కఠినమైన రుచిని మనకు అందిస్తుంది. అంతేకాక, ఈ కాంపౌండ్స్ ముఖ్యంగా పెద్దప్రేగులో, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిలిపివేయవచ్చని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ ఆవగింజలు ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం, మాంగనీస్, మెగ్నీషియం, విటమిన్ %దీ%1, ఫాస్పరస్, కాల్షియం, ప్రొటీన్, డైటరీ ఫైబర్ %ు% జింక్ వంటి వాటికి అద్భుతమైన మూలముగా ఉంది. ఆవగింజలను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం !ఆవగింజలను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు 1. మీ బరువును తగ్గిస్తుంది :-మన బరువు తగ్గడానికి ఆవగింజలు చాలా మంచివి ఎందుకంటే, అవి తక్కువ కెలరీలను కలిగి ఉంటాయి. 1 టేబుల్ స్పూన్ ఆవగింజలలో 32 కేలరీలను మాత్రమే కలిగి ఉంటుంది. ఇతర మసాలా దినుసుల కంటే వీటితోనే కొంచెం తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. 1 టేబుల్ స్పూన్లో సుమారు 1.8 గ్రాముల కార్బోహైడ్రేట్లను మాత్రమే కలి ఉంటాయి, ఇవి మీ బరువును తగ్గించడానికి బాగా ఉపయోగకరంగా ఉంటాయి. 2. సెలీనియం %ు% మెగ్నీషియములు, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలుగా పనిచేస్తాయి :-ఆస్తమా %ు% రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి తీవ్ర రుగ్మతలను తగ్గించడానికి ఈ పోషక పదార్థం సమర్థవంతంగా పనిచేస్తుంది. ఈ గింజలలో ఉండే మెగ్నీషియం, రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది, మెనోపాజ్ మహిళల్లో సాధారణ నిద్రను తిరిగి ప్రేరేపిస్తుంది, మరియు పార్శ్వపు నొప్పి (మైగ్రేన్) యొక్క తీవ్రతను తగ్గిస్తుంది. 3. సోరియాసిస్ను నివారిస్తుంది :-సోరియాసిస్ అనేది ఒక క్రిటికల్ ఇన్ఫ్లమేటరీ ఆటో ఇమ్యూన్ వ్యాధి. ఆవగింజలు సోరియాసిస్కు సంబంధించిన మంట %ు% గాయాలకు చికిత్స చేస్తాయి. ఈ గింజలతో మీరు వాడే మందులను తీసుకోవడం వల్ల సూపర్ ఆక్సైడ్ డిస్మ్యుటస్, గ్లూటాతియోన్ పెరాక్సిడేస్ %ు% ఉత్ప్రేరకమైన ఎంజైములు సోరియాసిస్తో సహా ఏ అనారోగ్య కారకాల నుంచి రక్షణను అందివ్వడమే కాకుండా చికిత్సను కూడా చేస్తుంది. 4. శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం :-ఈ ఆవగింజల వల్ల కలిగే మరొక ప్రయోజనం ఏమిటంటే జలుబును %ు% ఫ్లూ మీద ప్రభావాన్ని చూపుతుంది. ఈ గింజలు వాయునాళాలకు అడ్డుగా ఉన్న శ్లేష్మమును తొలగించడంలో సహాయపడుతుంది. ఒకవేళ మీరు శ్వాసకోశ సమస్యలను కలిగి ఉంటే, ఆవగింజలను నమలడం ద్వారా వెలువడే తాపము మీ సమస్యను వేగంగా నయం చేస్తుంది. 5. జీర్ణక్రియను పెంపొందిస్తుంది :-ఈ గింజలు ఫైబర్కు మంచి మూల వనరుగా ఉంది, ఇవి జీర్ణక్రియను %ు% జీర్ణ-సంబంధిత సమస్యలను మెరుగుపరుస్తాయి. ఇందులో కరిగే గుణాన్ని కలిగి ఉన్న ఫైబర్ మీ ప్రేగుల కదలికలను మెరుగుపరచి మలబద్ధక సమస్య నుంచి మిమ్మల్ని దూరంగా ఉంచడమే కాకుండా మీ శరీర జీవక్రియ మొత్తమును పెంపొందిస్తుంది. 6. మెనోపోజల్ లక్షణాల నుండి ఉపశమనం :-ఋతుస్రావం నిలిచిపోయిన సమయంలో ఆవగింజలను తినడం వల్ల మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో ఎముకలకు నష్టం వాటిల్లే అవకాశం సర్వసాధారణంగా ఉంటుంది. ఈ ఆవగింజలు, శరీరంలోని కాల్షియం %ు% మెగ్నీషియం వంటివి వారిని నష్టపోనివ్వకుండా నిరోధించబడతాయి. కాల్షియం %ు% మెగ్నీషియమ్ అనే ఈ రెండూ కూడా ఎముకలకు బలాన్ని %ు% దృఢత్వాన్ని అందజేస్తుంది. 7. జీర్ణశయా క్యాన్సర్ను ఆడుకుంటుంది :-ఆవగింజలు ఎక్కువ మొత్తంలో గ్లూకోసినోలట్స్ %ు% మైరోసినాస్ ఎంజైమ్లను కలిగి ఉంటుంది ఇవి గ్లూకోసినోలేట్లను ఐసోథియోసైనేట్స్లోకి విచ్ఛిన్నం చేస్తాయి. జీర్ణశయములో వాటిల్లే పెద్దప్రేగు క్యాన్సర్ను ఐసోథియోసైనేట్స్ నిరోధించగలదని ఒక పరిశోధనలో కనుగొనబడింది. ఈ ఐసోథియోసైనట్లు ఇప్పటికే ఉన్న క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని %ు% ఇటువంటి కణాల ఏర్పాటును పర్యవేక్షిస్తున్నట్లుగా కూడా నిరూపించబడ్డాయి. 8. వెన్నునొప్పిని తగ్గిస్తుంది :-మీరు వెన్నునొప్పి (లేదా) కండరాల నొప్పితో బాధపడుతున్నట్లయితే, ఆవాలను చప్పరించడం వల్ల మీకు వెంటనే ఉపశమనం కలిగించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. బిగుతుగా (లేదా) గాయముతో ఉన్న కండరాలను చికిత్స చేయడానికి మీరు ఈ ఆవగింజలను ఉపయోగించవచ్చు.

## అరటి వల్ల మీ జుట్టుకు చర్మానికి కలిగే సౌందర్య ప్రయోజనాలు !



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చాలామంది తమ రోజువారీ ఆహారంలో అరటిని తినడాన్ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అరటిలో ఉండే విటమిన్లు %ు% మినరల్స్ అన్ని కూడా మన శరీరానికి అవసరమైనవే ఉంటాయి. ఇది శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అరటి, మీ జీర్ణక్రియకు దోహదపడటమేకాక మీ చర్మాన్ని మరింతగా మెరుగు పరుస్తుంది. అరటి వల్ల మనకు కలిగే చాలారకాల ప్రయోజనాల గురించి మనందరికీ బాగా తెలుసు. మీరు అరటిని బాహ్యంగా ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు %ు% చర్మానికి కలిగే ప్రయోజనాలను గూర్చి తెలుసుకొని ఆశ్చర్యపోతారు ! అరటిలో విటమిన్-%ూ% ఉన్న కారణంగా మీ చర్మాన్ని మరింత బాగా సంరక్షిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించడం ద్వారా చర్మం యొక్క సాగే గుణాన్ని పెంపొందించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా, యూవీ కిరణాల దాటి నుంచి మీ చర్మం ప్రతిఘటించేలా చేయడంలో సహాయపడుతుంది, ముడతలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే హైడ్రేటింగ్ ఏజెంట్లు మీ మాడును తేమగా ఉంచడంలో సహాయంపడటం వల్ల మీరు మరింత మృదువైన, ఒత్తయిన, ఆరోగ్యవంతమైన జుట్టును పొందుతారు. చర్మము %ు% జుట్టుకు సంబంధించి ఉన్న అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో అరటితో చేసే ప్యాక్లు బాగా పనిచేస్తాయి. ముఖ్యంగా ముడతలను, మొటిమలను నిరోధించడం %ు% జుట్టు చివర్లో పగుళ్ళు ఏర్పడటం వంటి అనేక ఇతరత్రా సమస్యలను పరిష్కరిస్తుంది. ప్రకాశవంతమైన చర్మం కోసం :-అరటితో చేసే ఫేస్ ప్యాక్ వల్ల డార్క్ స్పాట్స్, మచ్చలు తొలగిపోయేలా చేసి మీ చర్మాన్ని మరింత ప్రకాశించేలా చేస్తుంది. కావలసినవి :1 అరటిపండుఒక టీ స్పూన్ తేనెతయారీ విధానం :లి అరటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, గ్రైండర్లో వేసి బాగా మెత్తని పేస్టులా తయారు చేయాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూను తేనె జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన పేస్టును ముఖానికి అప్లైచేసి, 15 నిమిషాల పాటు బాగా ఆరేలా ఉంచనివ్వాలి. లి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో మీ ముఖాన్ని పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. లి మంచి ఫలితాలను పొందడానికి వారానికి ఒక్కసారైనా ఈ అరటి ఫేస్ మాస్కు ఉపయోగించాలి. మొటిమలను నిర్మూలించడానికి :-మీ ముఖంపై మొటిమలు %ు% మచ్చలు వేదిస్తున్నాయా ? ఎవరైతే మొటిమలు మరియు నల్లమచ్చల తో బాధపడుతున్నారు ఇప్పుడు చెప్పే చిట్కా మీకు బాగా సహాయపడుతుంది. కావలసినవి :1 అరటిపండు1 టీ స్పూన్ తేనె1 టీ స్పూను నిమ్మరసంతయారీ విధానం :లి అరటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, గ్రైండర్లో వేసి బాగా మెత్తని పేస్టులా తయారు చేయాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూను తేనెను %ు% నిమ్మరసాన్ని జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన పేస్టును ముఖానికి అప్లైచేసి, 30 నిమిషాల పాటు బాగా ఆరేలా ఉంచనివ్వాలి. లి ఆ తర్వాత చల్లని నీటితో మీ ముఖాన్ని పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. లి మంచి ఫలితాల కోసం ఈ ఫేస్ ప్యాక్ను వారానికి రెండుసార్లు ఉపయోగించండి. పొడిచర్మాన్ని నివారించడం కోసం :-మీ చర్మాన్ని హైడ్రేట్ ఇంకా ఉంచడంలో అరటి బాగా సహాయపడతుంది. అరటిని క్రమం తప్పకుండా ఉపయోగించినట్లయితే మీరు మరింత మృదువైన, ఆరోగ్యవంతమైన చర్మాన్ని కలిగి ఉండేలా చేస్తుంది. కావలసినవి :1/2 అరటిపండు1 స్పూను ఓట్మీల్1 స్పూను తేనె1 స్పూను గుడ్డు పచ్చసొనలి ముందుగా అరటిని మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి, ఆ తర్వాత ఓట్మీల్ను శుభ్రం చేసుకొని మెత్తని పొడిలా తయారుచేసి, అరటి పేస్ట్లో బాగా కలపాలి. లి ఆ మిశ్రమానికి తేనెను %ు% గుడ్డు పచ్చసొనను జోడించి బాగా కలపాలి. లి ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి నేరుగా అప్లై చేసి పదిహేను నిమిషాల పాటు బాగా ఆరనివ్వాలి. లి ఆ తర్వాత చల్లని నీటితో మీ ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడిగా మార్చుకోవాలి. లి మెరుగైన ఫలితాల కోసం ఈ చిట్కాలను వారంలో రెండుసార్లు పాటించాలి. జుట్టు చివర్లలో పగుళ్ళను నివారించడానికి :-అరటిపండు విటమిన్ - %ూ, జ, జు% లతో పాటు, ఇతర మినరల్స్ను కూడా కలిగి ఉంటాయి. ఇది మీ జుట్టును తేమగా ఉంచి మరింతగా బలపరచడంతో పాటు, మీ జుట్టు చివర్లలో ఏర్పడే పగుళ్ళను కూడా నివారించడంలో సహాయపడుతుంది. కావలసినవి :బాగా మగ్గిన అరటిపండు 12 టేబుల్ స్పూన్ల పెరుగు2 టేబుల్ స్పూన్ల రోజ్ వాటర్తయారీ విధానం :లి అరటి గుజ్జును చిక్కని పేస్ట్లా తయారుచేసుకోని దానికి పెరుగు %ు% రోజ్ వాటర్ను జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన మిశ్రమాన్ని తల కి అప్లై చేసి, 1 గంటవరకు ఆరేలా ఉంచాలి. లి షవర్ క్యాప్తో మీ జుట్టును ఒక గంట పాటు బాగా ఆరేలా వదిలివేయాలి. లి చివరగా, మీరు రెగ్యులర్గా ఉపయోగించే షాంపూతో తలస్నానం చేయాలి. మంచి ఫలితాల కోసం ఈ చిట్కాను వారంలో ఒకసారైనా పాటించాలి. మృదువైన జుట్టు కోసం :-మీకు కావలసినవి :1-2 అరటిపండ్లు (బాగా ముగ్గినవి)2 టేబుల్ స్పూన్లు తేనెతయారీ విధానం :లి అరటి గుజ్జులా సేకరించి దానిని మెత్తని పేస్ట్లా తయారుచేసుకుని దానికి తేనెను జోడించండి. లి ఈ రెండు పదార్థాలను బాగా కలిపి మెత్తని పేస్ట్లా తయారు చేసుకొని మీ తలకు అప్లై చేయండి. లి అలా 30 నిముషాల పాటు బాగా ఆరనిచ్చిన తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. లి వేగవంతమైన ఫలితాలను పొందడానికి వారంలో ఒకసారి ఈ అరటి హెయిర్ ప్యాక్ను తప్పక ఉపయోగించండి.

## ఫ్యాన్ వేసుకుని సేదతీరడం లేదా నిద్రించడం ఆరోగ్యానికి మంచిది కాదా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేడి తీవ్రత అధికంగా ఉండే ఉష్ణమండలాలలో నివసిస్తున్న మనకు రాత్రివేళల్లో నిద్రకోసం ఫ్యాన్ తప్పనిసరి, ముఖ్యంగా వేసవి కాలంలో. కానీ ఫ్యాన్ వేసుకొని నిద్రించడం ఆరోగ్యాన్ని సైతం ప్రభావితం చేయగలదని తెలుసా? పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా, మనుగడే కష్టమవుతున్న నేపథ్యంలో సేదతీరడానికి ఫ్యాన్ తప్పనిసరి అవుతున్న కాలాల్లో ఉన్నాము. చెట్టుగాలి అనేదే కనుమరుగవుతున్న ఈకాలంలో ఫ్యాన్ గాలులు కొంతలో కొంత ఊరటనిస్తున్నాయి, ఫ్యాన్ గాలి లేకపోయినా, తిరుగుతున్న సౌండ్ ఉంటే మాకు నిద్రొచ్చేస్తుంది అనేవాళ్ళు కూడా మనలో అనేకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ తయారీ సంస్థలు, రోజుకోరకం మోడళ్లతో ఆఫర్లతో జనాలను ఆకర్షించే పథకాలతో ముందుకు దూసుకెళ్తున్నాయి. కానీ వీటికి అలవాటుపడడం కొత్తకొత్త సమస్యలను తెచ్చిపెడుతున్నాయి అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫాన్స్ అనేవి బెడ్రూమ్ చల్లగా ఉంచుకునేందుకు సహాయపడడమే కాకుండా, తక్కువ ధరలో సౌకర్యవంతమైన పరిష్కారంగా ఉంటాయి. కానీ వేల్స్-ఆన్లైన్ నివేదికలు తెలిపిన వివరాల ప్రకారం, ఆరోగ్యసమస్యలతో భాదపడుతున్న వ్యక్తులు మరిన్ని సమస్యలకు లోనయ్యే విధంగా ఫాన్స్ కారకాలుగా మారుతున్నాయని, తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తున్నప్పటికీ అనేక ప్రతికూల ప్రభావాలకు ప్రధానకారకంగా ఫాన్స్ ఉంటున్నాయని తేల్చింది. ఇక్కడ, రాత్రివేళల్లో మీగదిలో ఫ్యాన్ ఉండడం వలన కలిగే సానుకూల ప్రతికూల ప్రభావాలను పొందుపరచడం జరిగినది. అలెర్జీ సమస్యలు:ఆస్థమా బాధితులకు ఇన్హేలర్ దగ్గరగా ఉండాలి:మీరు ఉబ్బసం మరియు జలుబు ఆధారిత జ్వరం వంటి అలెర్జీలకు గురైనట్లయితే, ఫ్యాన్ గాలి, మీశ్వాస మీద ప్రభావం చూపి, మీనిద్రకు మరింత ఆటంకంగా పరిణమించవచ్చు. వెబ్సైట్ తెలిపిన వివరాల ప్రకారం, "ఫ్యాన్ గాలి, మీగదిలో ఉండే పుప్పొడి, లేదా దుమ్ము వంటి వాటిని మీ శ్వాసనాళాలలోకి చేర్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. క్రమంగా అలర్జీ సమస్యలు ఉన్నవారు అధికంగా ప్రభావానికి గురవడం, లేదా సమస్యలు జఠిలం అవడం వంటివి సర్వసాధారణం. కావాలంటే ఒక్కసారి, మీ ఫ్యాన్ వైపు తీక్షణంగా పరిశీలించండి, కొన్ని ఫ్యాన్స్ పరీక్షించనవసరం లేదు కూడా, వాటి సాధారణ రంగును కోల్పోయి, దుమ్ముతో కూడిన కొత్తరంగుతో దర్శనమిస్తుంటాయి.

మీరు ఫ్యాన్ వేసిన ప్రతిసారి, ఆ దుమ్ము సంబంధిత అంశాలు ఏదో ఒకరూపంలో శ్వాసనాళాలలోకి చేరడం, లేదా మూతలు లేని ఆహారపదార్థాలపై దుమ్ము చేరడం వంటి వాటికి కారకులుగా మారుతాయి. పొడిగాలి కారణంగా చర్మసమస్యలు:గంటల తరబడి ఫ్యాన్ గాలికి అంకితమైపోయిన వారి చర్మంమీద కూడా ప్రభావాలను చూపగలదు. మొహం మీద తేమ ఆవిరైపోవడం, పొడిచర్మానికి లోనవడం వంటి సమస్యల కారణంగా మృతకణాలు, బ్లాక్-హెడ్స్, మొటిమల వంటి సమస్యలు, స్కిన్ బ్రేక్ సమస్యలు కూడా కలిగే అవకాశాలు ఉన్నాయి. "లోషన్లు మరియు మాయిశ్చరైజర్స్ ఈ సమస్యను నిరోధించడానికి కొంతమేర సహాయం చేయగలవు, కానీ మీ చర్మం తీవ్రంగా ప్రభావితం అయితే, జాగ్రత్తలు తీసుకోక తప్పదు. వీలైనంత వరకు, పొడిగాలికి ఎక్కువగా చర్మం ప్రభావితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవలసినదిగా వెబ్సైట్ సూచిస్తుంది. కళ్ళు తెరిచి నిద్రపోయే అలవాటు ఉన్న కొద్దిమందికి ఇది మరింత ప్రమాదకరం కావచ్చు కూడా. "ఒక స్థిరమైన వేగంతో వీచే గాలికి మీ కళ్ళు అధికంగా పొడిబారే అవకాశాలు ఉన్నాయి. ఇది చికాకుకు దారితీయవచ్చు. నిద్రపోతున్నసమయంలో కాంటాక్ట్ లెన్సులను ధరించే వారికి ఇది మరింత సమస్యాత్మకంగా ఉంటుంది. గురక, శ్వాససంబంధిత సమస్యలు, అలర్జీల కారణంగా నోరుతెరుచుకుని నిద్రపోయే వారు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఫ్యాన్ గాలి, గొంతును పొడిబారించడం కారణంగా, మరియు గొంతులో దుమ్ము కారకాలు చేరడం ద్వారా చిరునాలిక పడడం వంటి సమస్యలకు లోనవడం మనం తరచూ చూస్తుంటాం కూడా. వీరు నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీరు పక్కన ఉంచుకోవడం మంచిదిగా సూచించడమైనది. పొడి నోరు ఎంతటి తీవ్రమైన అసౌకర్యానికి దారితీస్తుందో, అనుభవించేవారికే తెలుస్తుంది. సైనస్ ఇరిటేషన్:స్థిరమైన గాలికి ఎక్కువగా ప్రభావితం అవడం కారణంగా శ్వాసనాళాలు మూసుకుని పోవడం, క్రమంగా తలనొప్పితో కూడిన సైనస్ సమస్యకు కూడా దారితీస్తుంటుంది. నిపుణులు చెప్తున్న వివరాల ప్రకారం "శరీరంలో పొడిబారిన సమస్యలు తీవ్రంగా ఉంటే, మీ సమస్యను భర్తీచేయడానికి అదనపు శ్లేష్మం ఉత్పత్తి చేయవలసిన అవసరం ఉంటుంది, క్రమంగా ఈ అధిక శ్లేష్మం శ్వాసనాళాలకు అడ్డుపడటం, సందిగ్ధత మరియు సైనస్ తలనొప్పికి కారణంకావచ్చు." గొంతు కండరాల సమస్య:స్థిరంగా వీచే పొడిగాలి, గొంతు కండరాలను కూడా దెబ్బతీయగలదు. సాంద్రీకృత లేదా స్థిరమైన చల్లని గాలులు కండరాలకు తీవ్రమైన అసౌకర్యం కలిగించడమే కాకుండా, నిస్తేజమైన అనుభూతికి లోనుచేయగలదు. మీకు ఎక్కువవేగంతో ఫాన్ గాలిని ఆస్వాదించే అలవాట్లు ఉన్న ఎడల, ఆ అలవాటును మానుకోవలసినదిగా సూచించడమైనది. అలాగని ఫ్యాన్ గాలిని పూర్తిగా దూరం చేయమని చెప్పడం లేదు, ప్రతి విషయంలోనూ ప్రతికూల అంశాలు ఎలా ఉంటాయో సానుకూల అంశాలు కూడా అలాగే ఉంటాయి. దేనికి కూడా పరిమితి అనేది ముఖ్యం.

తక్కువ శబ్దకాలుష్యం:ఫ్యాన్ వాడకం, ఇతరములైన శబ్దతీవ్రతలను తగ్గిస్తుంది. అనగా ఉపరితల శబ్దాలైన వాహనాల హారన్ సౌండ్స్, అలారం, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, రణగొణ ధ్వనుల నుండి ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా కొన్నిరకాల పక్షులు నిద్రాభంగం చేయగలిగిన తీవ్రమైన చెడుస్వరాలను కలిగి ఉంటాయి.

ఫ్యాన్ వాడకం ఆశబ్దాలను హరించి వేస్తుంది. ఫ్యాన్ అనేది, లో-బడ్జెట్ నాయిస్ రిడక్షన్ యంత్రంగా వెబ్సైట్ పేర్కొంది. అనగా తక్కువ ఖర్చుతో నాయిస్ తగ్గించే అవకాశ%శీ% కల్పించే యంత్రం అని అర్థం. చెడు వాసనలు తగ్గిస్తుంది:ఒక్కోసారి కుళ్ళిపోయిన ఆహారపదార్థాలు, లేదా ఇతరములైన అజాగ్రత్తలు లేదా అలవాట్ల కారణంగా, గది దుర్వాసనల బారినపడడం సర్వసాధారణంగా ఉంటుంది. ఫ్యాన్ వాడకం, దుర్వాసనల తీవ్రతను తగ్గిస్తుంది.

## మహిళలూ జాగ్రత్త...



ఇంట్లో ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా మహిళలు నానా హైరాపడిపోతారు. వారికి అన్ని రకాల సపర్యలు చేస్తారు. తిరిగి వారు కోలుకునే వరకు నిద్రాహారాలు మాని సేవలు చేస్తారు. రెప్ప వాల్చకుండా కాపాడుకుంటారు. ఆ రోజుల్లో కంటిపై కునికే మర్చిపోతారు. ఇలా తమ వారి కోసం అన్నీ చేస్తూ తమ గురించి మాత్రం అస్సలు పట్టించుకోరు. తలనొప్పో, నడుము నొప్పో వస్తే ఏ జండూబోమో, మెడికల్ షాపులో దొరికే మందు బిళ్ళో వేసుకుని మళ్ళీ పనుల్లో మునిగిపోతారు.

సమస్య ఎంత కాలం వున్నా ఆస్పత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకుందామనే ధ్యాసే వుండదు. ఇంట్లో వారు కూడా ఆమె ఆరోగ్యం గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ ఇప్పుడు పరిస్థితి అలా కాదు. ఎవరు మీ గురించి పట్టించుకోపోయినా మీరు మాత్రం మీ గురించి పట్టించుకోని తీరాల్సిందే. అలాగే కుటుంబం కూడా ఆమె ఆరోగ్యం విషయంలో బాధ్యత తీసుకోవాలి. తనెందుకు నీరసంగా కనిపిస్తుంది అనే స్పృహ భర్తకు వుండాలి. అమ్మ ఎందుకు డల్గా కనిపిస్తుంది అని పిల్లలు ఆలోచించాలి. ఇప్పుడు ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేస్తుంది. మన దేశంలో కూడా దాని ప్రభావం కాస్త తీవ్రంగానే ఉంది. రాష్ట్రంలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. అందుకే మరింత జాగ్రత్తగా వుండాలని అధికారులు చెబుతున్నారు. ఎవ్వరినీ బయటకు రావొద్దని ఆదేశాలు జారీ చేశారు. మన దగ్గర ఇండ్లలో పని చేసేవారు, పారిశుద్ధ కార్మికులు, ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేసే నర్సుల్లో ఎక్కువమంది మహిళలే. వారికి పరిశుభ్రతపై సరైన అవగాహన లేదు. తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఆర్థిక స్థోమత కూడా లేదు. ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు, నర్సులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఆ మహిళలకు ప్రభుత్వం నుండి అందాల్సిన నాణ్యమైన మాస్కులు, రక్షణ దుస్తులు అందుతున్నాయా లేదా అనేది పెద్ద ప్రశ్న. ఇంట్లో భర్తకూ, పిల్లలకు తప్పినా కొన్ని పనులు చేసుకోవడం మహిళలకు మాత్రం తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోకపోతే మీ కుటుంబానికి మీరు మిగలరని మహిళలు గుర్తుపెట్టుకోవాలి. నిత్యవసర వస్తువులు తెచ్చుకునేందుకు కుటుంబానికి ఒకరికి అనుమతి ఇచ్చారు. ఆ పని కచ్చితంగా మహిళపైనే పడుతుంది. కాబట్టి మహిళలూ.. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో కచ్చితంగా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంచే నిమ్మ, నారింజ, బొప్పాయి, టమాటా వంటి ఆహార పదార్థాలను తీసుకోండి. ఎప్పుడూ మీ కుటుంబం గురించే ఆలోచించే మీరు... ఇప్పుడైనా కుటుంబ సభ్యుల ఆరోగ్యంతో పాటు మిమ్మల్ని మీరు కూడా కాపాడుకోండి. మీ ఇంట్లో ఎవరికైనా జలుబు, దగ్గు, జ్వరం వస్తే గతంలో మాదిరిగా కంగారు పడి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా సపర్యలు చేయకండి. నా వాళ్ళే కదా ఏమీ కాదులే అని అశ్రద్ధ చేశారా ఆ వైరస్ మిమ్మల్ని కూడా వదలదు. మీకే అలాంటి లక్షణాలు కనిపిస్తే భయపడకుండా వెంటనే పరీక్షలు చేయించుకోండి. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## పిల్లలకు పాలు ఇచ్చేటప్పుడు ఈ తప్పులు మాత్రం చేయకండి..!!



బిడ్డ పుట్టాక బిడ్డతో పాటు గా తనను, తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బిడ్డను చూస్కునే క్రమంలో సరైన ఆహారం తీసుకోవాలి. అలాగే శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష. బ్యాక్టీరియా, వైరస్, క్రిములు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఒక సంజీవనిలా పనిచేస్తాయి. అమ్మపాలలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. శిశువుల్లో తలెత్తే అనేక రుగ్మతల నిర్మూలనకు అడ్డుగోడగా నిలుస్తాయి. అప్పుడే పుట్టిన శిశువుకు పాలు ఇచ్చేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

పాలు పట్టిన వెంటనే పడుకోబెడితే.. ఊపిరితిత్తుల్లోకి, ముక్కు లోపలికి పాలు వెళ్లి డేంజర్ అయ్యే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ప్రతి తల్లికీ బిడ్డపై ప్రేమ , మమకారం ఎక్కువగానే ఉంటాయి. అయితే తల్లి అనారోగ్యంగా ఉన్నప్పుడు బిడ్డకు కాస్త దూరంగా ఉంచడం వలన ఇద్దరికీ మంచిదే ముఖ్యంగా మీ బిడ్డకు. మీకన్నా మీ బిడ్డలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వాళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి. బిడ్డకు పాలు పట్టే తల్లి ప్రశాంతమైన మానసిక స్థితిలో ఉండడంతో పాటు శుభ్రత పాటించాలి.

పుట్టిన శిశువును ఆరు నెలల వరకు తల్లి పక్కన పడుకోబెట్టడం ఉత్తమం. దీని ద్వారా శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుంది. అలాగే చేతులు శుభ్రంగా సబ్బుతో లేదా కొన్ని చేతులను శుభ్రం చేసుకునే కొన్ని రకాల క్రీములను అప్లై చేసుకుని బాగా క్లీన్ చేసుకుని బిడ్డను చేతులలోకి తీసుకుని బిడ్డకు పాలు పట్టించడం చేయాలి.

# సినిమా



## బ్రోమాంటిక్ స్టోరీతో వస్తున్న సంపూర్ణేష్ బాబు 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంపూర్ణేష్ బాబు ఈసారి అన్నదమ్ముల అనుబంధాన్ని కథాంశంగా తీసుకుని "సోదరా" అనే ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా, చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటూ ఏప్రిల్ 11, 2025న వేసవి సీజన్‌లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో, క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చంద్ర చగంలా నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. దర్శకుడు మాట్లాడుతూ.. "అన్నదమ్ముల బంధం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ సినిమా ఆ బంధాన్ని అద్భుతంగా చూపిస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు నాలుగు పాటలు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన పొందాయి. తెలుగు సినిమాల్లో సోదరుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ చిత్రం రూపొందింది. ఈ వేసవిలో 'సోదరా' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాం," అని అన్నారు. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, "సంపూర్ణేష్ బాబు నుండి ప్రేక్షకులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు, ఆయనలోని కొత్త కోణాన్ని ఈ సినిమాలో చూస్తారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందనే ఆశాభావం ఉంది," అని తెలిపారు. "సోదరా" ఈ వేసవిలో అన్నదమ్ముల బంధాన్ని ఆవిష్కరిస్తూ, ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన కొత్త అనుభవాన్ని అందించనుంది. ఏప్రిల్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.




## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## బర్త్ డే స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్సీ16 మూవీతో బిజీగా ఉన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో ఆర్సీ16 సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇ?చ్చారు. చెర్రీ బర్త్ డే స్పెషల్‌గా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటల 9 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు ట్విటర్ స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. దీంతో చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ సినిమాను స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉంది.



## చిరంజీవి పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి అంటేనే హాస్యానికి, విజయానికి చిరునామా. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మామూలు సక్సెస్ అందుకోలేదు. ఎవరూ ఊహించనంతగా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాడు. ఈ సంతోషంలో వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తున్నామని మాటిచ్చేశాడు. కాకపోతే ఈసారి వెంకీమామతో కాదు.. చిరంజీవితో! ఇందుకోసం వైజాగ్ వెళ్లి సినిమా కథ సిద్ధం చేసుకున్నాడు. గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు రేంజ్‌లో చిరంజీవిని చూస్తారని అభిమానులకు మాటిచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో ఈ సినిమా అప్‌డేట్ ఇచ్చాడు. 'కథ పూర్తయింది. చిరంజీవిగారికి ఫైనల్ స్క్రిప్ట్ చదివి వినిపించాను. నా కథలోని శంకర్ వరప్రసాద్ పాత్రను పరిచయం చేశాను. ఆయనకు చాలా బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు.. త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకు శ్రీకారం చుట్టేద్దాం' అని ఎక్స్(ట్విటర్)లో ట్వీట్ చేశాడు.

**చిరంజీవి ఒరిజినల్ పేరుతో..**

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా నిర్మితం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నాడు. ఇది చూసిన అభిమానులు ఉగాదికి ముందు ఎంత మంచి శుభవార్త చెప్పారు.. ఇంకో బ్లాక్‌బస్టర్ తథ్యం అని కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్. ఇందులో శివ అనే పదాన్ని తీసేసి మిగతాది యథాతథంగా వాడేశారు. మెగాస్టార్ అసలు పేరును వాడేస్తున్న అనిల్ రావిపూడి సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో తెలియాలంటే వచ్చే సంక్రాంతిదాకా ఆగాల్సిందే!




## డ్రాగన్ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సినిమాలో నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది. ఒప్పుడే ఓ కాస్టింగ్ డైరెక్టర్ యాడ్ కోసం తనను సంప్రదించాడని.. ఆ తర్వాత తొలిసారిగా కన్నడంలో ముగిల్‌పేటలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ వచ్చిందని పేర్కొంది. తనకు ఐదారు సంవత్సరాల వయసు ఉన్న సమయంలో వేదిక చయ్య చయ్య సాంగ్‌కి వేదికపై డ్యాన్స్ చేశానని.. తనకు ఆ సమయంలో కలిగిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది అని వివరించింది. మాధురి దీక్షిత్, శ్రీదేవిని అనుకరించే దాన్ని అని చెప్పింది. డ్రాగన్ మూవీలో పల్లవి పాత్ర తనకు మంచి పాత్ర అవుతుందని అశ్వత్ (మారిముత్తు) చెప్పారని.. మొదట ఈ పాత్ర కీర్తి (అనుపమ పోషించిన పాత్ర) కోసం తనను సంప్రదించి కథ చెప్పారని.. ఆ తర్వాత నెల రోజుల వరకు తిరిగి ఏం సమాచారం ఇవ్వకపోవడంతో తాను ప్రాజెక్టులో పని చేసే అవకాశం రాదని భావించానని చెప్పింది.

# ఆ తీర్పు అమానుషం..
# సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. తీర్పులోని కొన్ని విషయాలు తమనెంతో బాధించాయన్న ద్విసభ్య ధర్మాసనం.. ఈ వ్యవహారానికి సంబంధించి కేంద్రం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల నుంచి వివరణ కోరుతూ బుధవారం నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో తీర్పు ఇచ్చిన జడ్జి రామ్ మనోహర్ నారాయణపైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దుస్తులను పట్టుకుని లాగటం, వక్షోజాలను తాకడం లాంటి చేష్టలు అత్యాచార నేరం కిందకు రావని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి రామ్ మనోహర్ నారాయణ అభిప్రాయపడ్డారు. అయితే మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తీర్పును సుమోటోగా సర్వోన్నత న్యాయస్థానం విచారణకు చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ కేసును విచారణ చేపట్టింది. ఈ నెల 17న ఓ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు జడ్జి జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ చేసిన వ్యాఖ్యలు న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ మేధావుల దగ్గరి నుంచి సామాన్యుల దాకా ఆందోళన వ్యక్తం చేశారు. "అలహాబాద్ హైకోర్టు తీర్పు కాపీ చదువుతుంటే బాధేస్తోంది. ఇదొక సున్నితమైన అంశం అనే పట్టింపులేకుండా తీర్పు ఇచ్చారు. ఇదేదో క్షణికావేశంలో చేసింది కూడా కాదు. తీర్పును నాలుగు నెలలపాటు రిజర్వ్ చేసి మరీ వెల్లడించారు. అంతే.. సరైన స్పృహతోనే ఈ తీర్పు వెల్లడించినట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో తీర్పుపై స్టే విధించేందుకు మేం బాగా ఆలోచిస్తుంటాం. కానీ, తీర్పు కాపీలోని 21, 24, 26 పేరాలు చదివాక.. అమానుషంగా అనిపించింది. అందుకే స్టే విధిస్తున్నాం" అని సుప్రీం కోర్టు వెల్లడించింది. ధర్మాసనం వ్యాఖ్యలతో సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం ఏకీభవించారు. ఈ తరుణంలో జస్టిస్ గవాయ్ కలుగజేసుకుని ఇది తీవ్రమైన అంశం. సున్నితమైన అంశంగా





భావించకుండా సదరు జడ్జి తీర్పు ఇచ్చారు. న్యాయమూర్తి వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయి. ఆయన గురించి ఇలా మాట్లాడుతున్నందుకు క్షమించాలి" అని తుషార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**అలహాబాద్ హైకోర్టు జడ్జి తీర్పుపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు**

వీ ద విమెన్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ఆందోళనలు.. బాధితురాలి తల్లి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం సుమోటోగా కేసు దర్యాప్తు చేపట్టింది. అయితే ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. అలహాబాద్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఇంతకు ముందే ఓ పిటిషన్ దాఖలైంది. అయితే జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ ప్రసన్న బీ వరాలే దానిని విచారణకు స్వీకరించలేదు.

**కేసు నేపథ్యం ఇదే..**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. ఆపై అత్యాచారానికి యత్నించారు. బాలిక అరుపులు విని అటుగా వెళ్తున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# అద్దెంటి కుర్రాడితో భార్య అలా..
# కట్ చేస్తే ఏడడుగుల గోతిలో..

**రోహ్‌తక్:** హర్యానాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇంట్లో అద్దెకు ఉంటున్న వ్యక్తితో తేన భార్య వావాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంగా సదరు వ్యక్తిని భర్త దారుణంగా హత్య చేశాడు. అతడు బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల ప్రకారం.. హర్యానాలోని రోహ్‌తక్‌లో జగ్‌దీప్ అనే వ్యక్తి హరిదీప్ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. యోగా గురువైన హరిదీప్.. హర్యానా లోని మస్త్‌నాథ్ యూనివర్సిటీలో యోగా బోధిస్తుంటాడు. అయితే, హరిదీప్.. జగదీప్ ఇంట్లో అద్దెకు ఉంటూ.. అతడి భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం హరిదీప్‌కు తెలియడంతో ఆగ్రహంతో రగిలిపోయాడు. ఈ క్రమంలో హరిదీప్ తన స్నేహితులతో కలిసి జగ్‌దీప్‌ను కిడ్నాప్ చేశాడు. అనంతరం, హరిదీప్ బతికి ఉండగానే ఓ పొలంలో గొయ్యి తీసి పాతిపెట్టాడు. బోర్ వెల్ కోసం అని ముందుగానే కార్మికులకు చెప్పి ఏడు అడుగులు గొయ్యి తవ్వించాడు. ఇదిలా ఉండగా.. హరిదీప్ చనిపోయిన పది రోజుల తర్వాత అతడు కనిపించడం లేదంటూ పోలీసులు ఫిర్యాదు వచ్చింది. దీంతో, దర్యాప్తు చేపట్టిన పోలీసులకు వివాహేతర సంబంధం గురించి తెలిసింది. దీంతో, జగదీఫ్ కాల్ డేటా, రికార్డింగ్‌లను పరిశీలించిన తర్వాత అతని స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేపట్టగా హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ హత్య ఉదంతం గతేడాది



డిసెంబర్‌లో చోటుచేసుకోగా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. హత్య జరిగిన మూడు నెలల తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం? కోసం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఇక, తాజాగా ఈ ఘటన బయటకు రావడంతో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

# రాణా సంగపై వ్యాఖ్యలు..
# సమాజ్‌వాదీ ఎంపీ నివాసంపై కర్ణిసేన దాడి

**ఆగ్రా:** రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్జీలాల్ సుమన్ పై కర్ణిసేన కార్యకర్తలు కన్నెర్ర చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రాలో ఉన్న రామ్జీలాల్ నివాసంపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. కర్ణిసేన సభ్యులు బుల్డోజర్ తీసుకుని ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీనికిముందు, రాణా సంగాపై ఎంపీ చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం తెలుపుతూ మధ్యప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కర్ణిసేన సభ్యులు నిరసనకు దిగారు. ఎంపీ ముఖానికి నలుపురంగు పూసి, చెప్పులతో కొట్టిన వ్యక్తికి రూ. 5 లక్షలు రివార్డు ఇస్తామని కూడా కర్ణిసేన రాష్ట్ర విభాగం ప్రకటించింది. కాగా, భోపాల్‌లోని తులసీ నగర్ ప్రభుత్వ క్వార్టర్‌లో ఉన్న తమ పార్టీ కార్యాలయంపై నిరసనకారుల దాడిని ఎస్పీ మధ్యప్రదేశ్ యూనిట్ ఖండించింది. కార్యాలయం వెలుపల ఉన్న పార్టీ బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం చేసినట్టు చెప్పింది. టీటీ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి సుంధీర్ అర్జారియా మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయం వెలుపల కార్యకర్తలు దిష్టిబొమ్మను



తగులబెట్టినట్టు చెప్పారు. బ్యానర్లు, పోస్టర్లు ధ్వంసం ఏమీ జరగలేదని, చిన్నపాటి నిరసన మాత్రమే తెలిపారని, కేసు ఏమీ పెట్టలేదని చెప్పారు. ఉదయం 7.15 గంటలకు నిరసనకారులు దాడికి పాల్పడినట్టు సమాజ్‌వాదీ పార్టీ జాతీయ ప్రతినిధి యష్ భారతీయ తెలిపారు.

**రాణా సంగపై రామ్జీలాల్ సుమన్ ఏమన్నారు?**


ఈనెల 21న రాజ్యసభలో రామ్జీలాల్ సుమన్ మాట్లాడుతూ, రాజ్‌పుత్ పాలకుడు రాణా సంగను 'దేశద్రోహి' అని విమర్శించారు. భారతీయ ముస్లింలు బాబర్‌ను ఆదర్శంగా భావించరని, అసలు ఇబ్రహీం లోడిని ఓడించడానికి బాబర్‌ను భారతదేశానికి ఆహ్వానించనది మేవార్ పాలకుడేనని అన్నారు. అలాంటి రాణా సంగను హిందువులు ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. ముస్లింలను బాబర్ వారసులని పిలిస్తే హిందువులు 'దోశద్రోహి' రాణా సంగ వారసులు అయి ఉండాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంస్థలు తీవ్ర నిరసన తెలిపాయి. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలను ఆ పార్టీ సుప్రీం అఖిలేష్ యాదవ్ సమర్థిస్తూ, చరిత్రలోని ఒక అంశాన్నే ఎంపీ ప్రస్తావించారని, చరిత్రను తామేమీ రాయలేదని అన్నారు.

## 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'



**ఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా స్పీకర్ మైక్ ఇవ్వడం లేదు. నేను మాట్లాడితే ఆయన పారిపోతున్నారని' ఎద్దేవా చేశారు. లోక్‌సభలో తన ప్రసంగంపై రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. 'సభలో స్పీకర్ ఓం బిర్లా తాను మాట్లాడేందుకు అనుమతించడం లేదని, కార్యకలాపాలను నిర్వహించడానికి ఇది సరైన మార్గం కాదని అన్నారు. 'ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని ఆయన్ని అభ్యర్థించాను. కానీ అతను (స్పీకర్) పారిపోయాడు. ఇది సభను నడపడానికి మార్గం కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించడానికి అవకాశం ఇవ్వడమే ఈ సమావేశం ఉద్దేశ్యం. నేను లేచి నిలబడినప్పుడల్లా నాకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలని అనుకుంటున్నామో అది చెప్పాలి. అందుకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. అరె ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు కుట్ర జరుగుతోంది. ఆ రోజు కూడా అంతే ప్రధాని మోదీ కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి ప్రధాని మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ నాకు అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. కానీ మమ్మల్ని మాట్లాడటానికి అనుమతించడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

## రామనవమికి పంబన్ బ్రిడ్జిని ప్రారంభించనున్న మోదీ



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జి ని ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయన తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

## అస్సలు భయపడడు..
## కునాల్ కామ్రాపై సంజయ్ రౌత్

**ముంబై:** అనుచిత వ్యాఖ్యల వివాదంలో చిక్కుకున్న స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రాకు శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ బాసటగా నిలిచారు. కామ్రా ఎలాంటి బెదిరింపులు భయపడే వ్యక్తికాదని అన్నారు. కామెడీ షోలో ఉప ముఖ్యమంత్రిని ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా కామ్రా పోల్చడంతో పాటు 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను మహారాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా పేరడీ చేసి పాడటం వివాదానికి కారణమైంది. దీంతో హాబిటాట్ స్టూడియోపై శివసేన కార్యకర్తలు విరచుకుపడి ధ్వంసానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తనను చంపుతామంటూ సుమారు 500 బెదిరింపు కాల్స్ వచ్చినట్టు కామ్రా చెబుతున్నారు.



**ఆయన లొంగడు..**

ఈ వివాదంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ.. "కునాల్ కామ్రాను ఎవరు బెదిరిస్తున్నారో నాకు తెలియదు. కామ్రా చాలా ఏళ్లుగా నాకు తెలుసు. ఆయన బెదిరింపులకు భయపడే కళాకారుడు కాదు. ఆయన లొంగిపోయే ప్రసక్తే లేదు. తలవంచడం, భయపడటం కంటే ప్రాణాలివ్వడానికే ఇష్టపడతాడు. బెదిరింపులకు పాల్పడే వారు మాత్రం ఎల్లకాలం బెదిరిస్తూ పోలేరు"అని అన్నారు. వ్యక్తిగత దాడులకు పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలపై రౌత్ స్పందిస్తూ, జనం ఏది పడితే అది మాట్లడటం భావ ప్రకటనా స్వేచ్ఛ కాదనే విషయంలో యోగితో తాను ఏకీభవిస్తానని అన్నారు. "అయినా కామ్రా ఏమన్నారు? ఆయన ఎవరి పేరునూ ప్రస్తావించ లేదు. మహారాష్ట్రలోని పరిస్థితులను హాస్య ధోరణిలో చెప్పారు. నేను కూడా తరచు కుమార్ విశ్వాస్, సురేంద్ర శర్మ కవిత్వాలు చదువుతాను. వాళ్ల రచనల్లోనూ సెటైర్ ఉంటుంది. కామ్రా వ్యాఖ్యల పేరుతో ఆస్తులను ధ్వంసం చేయడం మాత్రం మాత్రం సమర్థనీయం కాదు" అని సంజయ్ రౌత్ అన్నారు. కామ్రా వివాదాస్పద వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను విచారణ అధికారి ముందుకు హాజరుకావాలని ముంబై పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. అయితే తనకు వారం రోజులుగా ఇవ్వాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఆ విజ్ఞప్తిని ముంబై పోలీసులు బుధవారంనాడు తోసిపుచ్చుతూ మరోసారి నోటీసులు ఇచ్చారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.